RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 11 సెప్టెంబర్ 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:86

# గాంధీ సరోవర్ కు రక్షణ భూమలు బదలాయించండి...

## రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



ఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలోని కేంద్ర మంత్రి అధికారిక నివాసంలో బుధవారం సమావేశమయ్యారు. మూసీ, ఈసా నదుల సంగమ స్థలిలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఈ రెండు నదుల సంగమ స్థలిలో గాంధీసర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం చేపడతామని.. ఇందుకు అక్కడ ఉన్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రిని సీఎం కోరారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు ,ల్యాండ్ స్కేప్, ఘాట్లు, శాంతి విగ్రహం మ్యూజియం నిర్మిస్తామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## అణచివేతపై ధిక్కార పతాక చాకలి ఐలమ్మ... ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



ఢిల్లీ: అణచివేత.. దమనకాండలపై ఎగురవేసిన ధిక్కార పతాక చాకలి ఐలమ్మ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి... నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు ఐలమ్మ అని సీఎం అన్నారు. సమ్మక్క.. సారక్క...చాకలి ఐలమ్మల స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని సీఎం గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం మోదీ, అమిత్ షా కు లేదు:మల్లికార్జు ఖర్గే



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 రాజ్యాంగాన్ని సురక్షితంగా ఉంచడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జు ఖర్గే ఆరోపించారు. గుజరాత్‌లోని జునాగఢ్‌లో విలేకరులతో మాట్లాడిన ఖర్గే, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ లాంటి వారి వల్లే దేశం ఐక్యంగా ఉందన్నారు. నేడు మరో ఇద్దరు వ్యక్తులు మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని కోరుకోవడం లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు అనుకోవడం లేదని ఆరోపించారు."ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడం సహజం. రాజ్యాంగాన్ని కాపాడడం, ప్రజాస్వామ్యాన్ని సురక్షితంగా ఉంచడమే మా లక్ష్యం. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లాభాయ్ పటేల్ లాంటి గొప్ప వ్యక్తులు ఇక్కడే జన్మించి స్వాతంత్ర్యాన్ని సంపాదించారు. వీరిద్దరూ ఎంతో గౌరవప్రదమైన వ్యక్తులు. ఈ దేశం ఐక్యంగా ఉండడానికి కారణం ఈ ఇద్దరు వ్యక్తులే. కానీ మరో ఇద్దరు వ్యక్తులకు మాత్రం రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉండడం ఇష్టం లేదు."అని అన్నారు అటు ఉపరాష్ట్రపతి ఎన్నిక ఫలితాలపై స్పందించినరు ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల యుద్ధమనేది సాధారణమని వ్యాఖ్యానించారు. తమకు మెజార్టీ లేదని, తమకు ఎన్ని ఉన్నాయో అన్ని ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌పై దర్యాప్తు జరగాలని కోరారు. "ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఒకవేళ ఇండీ కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరిగితే కచ్చితంగా దర్యాప్తు చేయించాలి. క్రాస్ ఓటింగ్ అనేది చాలా తీవ్రమైన అంశం. ఇప్పుడు మీరు చెబుతున్నది నిజమా కాదా అని శాస్త్రీయమైన విచారణ జరగాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు.

అంతకుముందే ఇండీ కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్‌లో పోస్ట్ చేశార. "ఇండీ కూటమిలోని కొందరు ఎంపీలకు నా ధన్యావాదాలు. కొందరు వారి మనసాక్షి ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఓటు వేశారు. కానీ మా ఎన్డీఏ కుటుంబ సభ్యులు మాత్రం ఐక్యంగా ఉన్నారు. నిజమైన దేశభక్తుడు, సమర్థుడైన ఉపరాష్ట్రపతిని ఎన్నుకున్నందుకు అందరికి ధన్యావాదాలు." అని కేంద్ర మంత్రి కిరణ్? రిజిజు అన్నారు.

## రాధాకృష్ణన్‌కు ఊహించిన దానికంటే 14 ఓట్లు ఎక్కువ

పార్లమెంటు ఉభయసభల్లో సీట్లు 788 ఉండగా రాజ్యసభలో ఆరు, లోక్‌సభలో ఒకటి ఖాళీగా ఉండటంతో 781 మందికి ఓటువేసే హక్కు లభించింది. బి జె డి కి చెందిన ఏడుగురు, బి ఆర్ ఎస్ 4, శిరోమణి అకాలీదళ్‌కు చెందిన ఒకరు ఓటింగ్‌కు దూరంగా ఉండగా 769 మంది ఎంపీలకు ఓటింగ్ అవకాశం దక్కింది. పోలింగ్ ముగిసేటప్పటికి 767 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. చెల్లని ఓట్లు 15 చొప్పున ఉండగా చెల్లుబాటైన ఓట్లలో ఎన్డీయే అభ్యర్థికి 60.10శాతం, ప్రతిపక్షాల అభ్యర్థికి 39.89శాతం ఓట్లు వచ్చాయి. అయితే రాధాకృష్ణన్‌కు ఊహించిన దానికంటే 14 ఓట్లు ఎక్కువ రాగా, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఆ మేరకు తగ్గాయి. ప్రతిపక్షాలవైపు ఉన్నవారు ఎన్ డి ఏ అభ్యర్థికి క్రాస్ ఓటింగు చేసినట్లు స్పష్టమవుతోంది. దాదాపు 40 మంది ఎంపీలు ఆత్మ ప్రబోధానుసారం ఓట్లువేశారని లోక్‌సభలో బి జె పి చీఫ్ విప్ సంజయ్ జాయస్వాల్ చెప్పారు.

# ముమ్మరంగా వరద సహాయక చర్యలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్ :- ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు.

ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

వరద సహాయానికి



ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ సంబంధించి వినియోగించిన నిధులకు

యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు.

అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్%ు%బి,విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష

నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ &పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

# రాష్ట్రాన్ని, దేశాన్ని, సమాజాన్ని మార్చేది తరగతి గదులు, ఉపాధ్యాయులే.






రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.
ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.
పాల్గొన్న ఎంఎల్ఏ లు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, ఎంఎల్సీ లు ఏవీఎన్ రెడ్డి, దయానంద్, అదనపు కలెక్టర్ హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్, డీఈఓ సుశీంద్రర్ రావు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు.

159 మంది ఉత్తమ ఉపాధ్యాయులు,ఉత్తమ ఎంఇఒ లను సన్మానించిన చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి, ఎంఎల్ఏ లు, ఎంఎల్సీ లు.

పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని, దేశాన్ని, సమాజాన్ని మార్చేది తరగతి గదులు, ఉపాధ్యాయులే.

సర్వేపల్లి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు మరింత బాధ్యతగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి.

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి సముచిత చర్యలు తీసుకుంటున్నారు.

ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలలతో రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు రాబోతున్నాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల భర్తీ, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుంది.

# ప్రజాబలం

## 11 సెప్టెంబర్ 2025 గురువారం

### సంఘ సంస్కర్త

### ఆచార్య వినోబా భావే

వినోబా భావే (1895–1982) భారత దేశంలో ఆధ్యాత్మికత, సామాజిక, గ్రామీణ పునరుద్ధరణకు అపార కృషి చేసిన మహనీయుడు. ఆయన గాంధీయేతర కాలంలో కూడా గాంధీజీ ఆశయాలను జీవితమంతా పాటిస్తూ, సమాజ సుభిక్షత కోసం తన జీవితాన్ని అంకితమిచ్చారు. వినోబా భావే మహాత్మా గాంధీ శిష్యుడిగా, సార్వజన సౌభ్రాతృత్వం, శాంతి, సామాజిక సమానత్వం కోసం తన జీవితంలో ఎన్నో కార్యక్రమాలు చేశారు. వినోబా భావే 1895 సెప్టెంబర్ 11న మహారాష్ట్ర లోని గగోడా గ్రామంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే ఆయనలో ఆధ్యాత్మికత పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. ఆయన తల్లి రుక్మిణీదేవి తనకు ఆధ్యాత్మికత మరియు మతంపై ప్రేమను పెంచగా, తండ్రి నారహరి శాస్త్రి గణితం, శాస్త్రాల పట్ల ప్రేరణను అందించారు. ఆయన ముంబైలో విద్య నభ్యసించి నప్పటికీ, గ్రంథాలపై, భక్తి మార్గంపై ఉన్న ఆసక్తి కారణంగా ఆయా రంగాల్లో అభ్యాసం కొనసాగించారు. 1916లో వినోబా మహాత్మా గాంధీని కలుసుకున్నారు. గాంధీజీ ఆత్మనిబద్ధత, సత్యం, అహింసా వంటి సిద్ధాంతాల పట్ల వినోబాను ప్రేరేపించారు. ఈ కలయికతో వినోబా తన జీవితాన్ని సార్వజన సేవకు అంకితం చేస్తూ గాంధీజీ ఆశయాలను స్వీకరించి నడిచారు. గాంధీజీ వినాయక నరహరి భావేను "వినోబా" అని నామకరణం చేశారు. గాంధీజీ మరణం తర్వాత వినోబా భావే భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఆత్మ నిర్భర గ్రామాల రూప కల్పనలో మరింత చురుకుగా పాల్గొన్నారు. 1951లో వినోబా భావే ఆంధ్రప్రదేశ్ లోని పోచంపల్లి గ్రామంలో భూదాన్ ఉద్యమాన్ని ప్రారంభించారు. భూస్వాముల వద్ద ఉన్న భూమిలో కొంత భాగాన్ని పేదలకు దానం చేయాలని ప్రజలను కోరుతూ వినోబా భారత దేశమంతా యాత్ర చేశారు. ఇది సామాజిక న్యాయానికి, భూముల పునరాగమనం కోసం వినూత్న మార్గం అయింది. ఈ ఉద్యమం వల్ల దేశ వ్యాప్తంగా దాదాపు 40 లక్షల ఎకరాల భూమి పేదలకు లభించింది. భూదాన్ ఉద్యమం వినోబా భావేకు భారతీయ సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగించింది, కేవలం సామాజిక సమానత్వం మాత్రమే కాదు, సామాజిక బాధ్యత మరియు దాన ధర్మాన్ని ప్రోత్సహించే ఉద్యమంగా గుర్తింపు పొందింది. వినోబా భావే సర్వోదయ ఉద్యమం ద్వారా సర్వజన సమానత్వాన్ని ప్రోత్సహించారు. "సర్వోదయం" అనగా సర్వ ప్రజల ఉజ్వలత అని అర్థం. ఈ ఉద్యమం ద్వారా ఆయన సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఆయన లక్ష్యం సర్వ సమాజం ఒకటిగా ముందుకు సాగాలని, సమాజంలోని ప్రతిఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉండాలని స్పష్టం చేశారు.వినోబా భావే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక, సామాజిక సుభిక్షత సాధించాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను ప్రారంభించారు. అతని గ్రామస్వరాజ్య కల నేడు స్ఫూర్తిగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, మరియు స్వయం–పోషణకు ప్రాముఖ్యతనిస్తూ ఆయన అనేక కార్యక్రమాలను నిర్వహించారు.వినోబా భావే అనేక గ్రంథాలను రచించారు, ఇందులో ప్రముఖమైనది "గీతా ప్రవచన్", ఇది భగవద్గీత పై ఉన్న ఆయన ప్రత్యేకమైన దృక్పథాన్ని వ్యక్తం చేస్తుంది. భగవద్గీత పై ఆయనకు ప్రత్యేక అభిమానం ఉండేది, మరియు ఆయన దానిని ఆచరణలోకి తీసుకురావడం, జీవితంలో సత్యం, ధర్మం, అహింస వంటి విలువలను పాటించడం ఎంతో ముఖ్యమని నమ్మారు. ఈ రచనలలో వ్యక్తిత్వ పరిపూర్ణత, సామాజిక సవరణ వంటి అంశాలు ప్రతిఫలిస్తాయి.వినోబా భావే చివరి రోజులను మధ్య భారత దేశంలోని పావ్నార్ లోని తన ఆశ్రమంలో గడిపారు 15 నవంబర్ 1982న అక్కడే తుది శ్వాస విడిచారు. ఆయన మరణించినప్పటికీ ఆయన చూపించిన మార్గం భారతదేశానికి ఒక దీపంగా నిలిచింది. ఆయన ఆదర్శాలు, ముఖ్యంగా భూదాన్ ఉద్యమం, సర్వోదయ ఉద్యమం, గ్రామస్వరాజ్యం %–% ఇవన్నీ భారతీయ సమాజంలో సతత మార్పులకు దారి చూపిస్తున్నాయి. వినోబా భావే చూపించిన మార్గంలో నడుస్తూ, సమాజసేవ, సామాజిక సవరణ కోసం యత్నించే వారందరికీ ఆయన ఒక స్ఫూర్తి.

# ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లు

**ఎంజీఎం, రిమ్స్‌లో ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు**

**ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవయవమార్పిడి చికిత్సలను ప్రోత్సహించేందుకు సర్కార్ చర్యలు**

**అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**ఆర్గాన్ డోనర్ల కుటుంబ సభ్యులకు అండగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు**

**కార్పొరేట్ ఆస్పత్రులను నిరంతర నిఘా**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**





ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవయవ మార్పిడి సర్జరీలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.

ఈ మేరకు జీవన్‌దాన్ పనితీరు, ప్రభుత్వ దవాఖాన్లలో అవయవ మార్పిడి చికిత్సలను ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జూబ్లిహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిమ్స్, గాంధీ, ఉస్మానియాతో పాటు ఆదిలాబాద్ రిమ్స్, వరంగల్ ఎంజీఎంలోనూ అవయవమార్పిడి సర్జరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు.

సీనియర్ డాక్టర్లతో డెడికేటెడ్ టీమ్స్ ఏర్పాటు చేయాలని, ఒక్కో ఆర్గాన్‌కు ఒక్కో టీమ్ ఉండాలని హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తుకు మంత్రి సూచించారు.

ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవయవమార్పిడి సర్జరీలను ప్రోత్సహించే విధంగా ఈ బృందాలు పనిచేయాలన్నారు.

ఇటీవల కేంద్ర చట్టాన్ని అడాప్ట్ చేసుకున్నందున ఇందుకు అనుగుణంగా కొత్త నిబంధనల రూపకల్పనపై సమావేశంలో చర్చించారు.

ఈ చట్టం ప్రకారం సొంత కుటుంబ సభ్యులతో పాటు, గ్రాండ్ పేరెంట్స్ కూడా అవయవాలు డొనేట్ చేసేందుకు, స్వీకరించేందుకు అర్హులేనని ఈ నిబంధనను అమలు చేస్తున్నామని అధికారులు తెలిపారు.

తోట యాక్ట్ ప్రకారం ఆర్గాన్ స్వాపింగ్‌కు కూడా అవకాశం ఇవ్వాలని అధికారులకు మంత్రి సూచించారు.

ఈ యాక్ట్ ప్రకారం ఇరువురు పేషెంట్ల కుటుంబ సభ్యులు ఒకరికొకరు ఆర్గాన్స్ డొనేట్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది.

స్వాపింగ్ విషయంలో ఇతర రాష్ట్రాలు అవలంభిస్తున్న నిబంధనలను పరిశీలించి, బాధితులను ఆదుకునే విధంగా రూల్స్ ఫ్రేమ్ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు

అవయవదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జీవన్‌దాన్ కోఆర్డినేటర్, డాక్టర్ భూషన్‌రాజుకు మంత్రి సూచించారు. దీనికోసం ప్రజా ప్రతినిధులు, ప్రముఖుల సహకారం తీసుకోవాలన్నారు.

ఆర్గాన్ డోనర్ల కుటుంబ సభ్యులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు.

బ్రెయిన్ డెత్ అయిన వారి అవయవాలను ఇతరులకు డొనేట్ చేసి ఆదర్శంగా నిలుస్తున్న కుటుంబాలను అందరూ అభినందించాలన్నారు.

ఆర్గాన్ డోనర్ల దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందించడంతో పాటు, వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో జరుగుతున్న అవయవమార్పిడి సర్జరీలపై నిరంతరం నిఘా పెట్టాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు.

నిబంధనలు ఉల్లంఘించే హాస్పిటళ్ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు.

# ఆశలు, ఆకాంక్షలకు చిహ్నాలుగా జైళ్లు

**మానవత్వంతో కూడిన సంస్కరణలకు వేదికలుగా మార్చేందుకు కృషి**

**ఖైదీల సంస్కరణ మనందరి సామాజిక బాధ్యత**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**




జైళ్లు నిరాశకు కేంద్రాలుగా కాకుండా, ఆశలు, ఆకాంక్షలకు చిహ్నాలుగా మారాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. "ఏడో ఆలిండియా ప్రిజన్ డ్యూటీ మీట్ - 2025" సందర్భంగా ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో బుధవారం ఏర్పాటు చేసిన 'కల్చరల్ నైట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జైళ్లను కేవలం శిక్షా కేంద్రాలుగా కాకుండా, వాటిని మానవత్వంతో కూడిన సంస్కరణలకు వేదికలుగా తీర్చి దిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఖైదీలలో మార్పు తీసుకొచ్చేందుకు తెలంగాణ జైళ్ల శాఖ చేపట్టిన కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచాయని కొనియాడారు. "జైళ్ల గోడల మధ్య భారతదేశపు భిన్నత్వం కనిపిస్తుంది. వివిధ రాష్ట్రాలు, భాషలు, మతాలు, సంస్కృతులకు చెందిన ఖైదీలు ఉంటారు. వీరికి ఒకే రకమైన సంస్కరణ విధానం సరిపోదు. అందుకే వారి వ్యక్తిగత పరిస్థితులను అర్థం చేసుకొని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలి" అని అధికారులకు సూచించారు. జైళ్లను సాంకేతికతతో అనుసంధానించి ఖైదీలకు డిజిటల్ విద్య, నైపుణ్య శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పునరావాస కార్యక్రమాలు, ఖైదీల ఆరోగ్యం, మానసిక స్థితిని పర్యవేక్షించడానికి కూడా టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకోవడంపై దృష్టి సారించామన్నారు. ఖైదీల్లో సంస్కరణ అనేది కేవలం జైళ్ల శాఖ బాధ్యత మాత్రమే కాదని, అది మనందరి సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు దృష్ట్యా తెలంగాణ పౌరుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు.

న్యూఢిల్లీ (సెప్టెంబర్ 10, 2025). ప్రస్తుతం నేపాల్‌లో అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. దీని ద్వారా నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు సహాయం చేయనుంది.

ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు నేపాల్‌లో తెలంగాణ పౌరులెవరికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది.

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయంతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేసుకుంటూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది..

నేపాల్‌లో ఎవరైనా తెలంగాణ చిక్కుకుంటే వారి కుటుంబ సభ్యులు ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులను ఈ కింది నంబర్ల ద్వారా సంప్రదించవచ్చు.

శ్రీమతి వందన, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రెటరీ %ఊ% లైజన్ హెడ్.

о91 9871999044.

జి.రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్.

91 9643723157.

సిహెచ్. చక్రవర్తి, ప్రజా సంబంధాల అధికారి

91 9949351270.

తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యులు అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. తప్పుడు ప్రచారాన్ని పట్టించుకోవద్దని సూచించింది. తెలంగాణ పౌరులకు నేపాల్‌లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపింది.

# ఎయిమ్‌సర్‌లో ఫ్యాకల్టీ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్

**నాయకత్వం నిరంతర సాధన ,: డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్**

చిత్తూరు: అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ %ఊ% రీసెర్చ్ (ఎయిమ్‌సర్) ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరగనున్న ఫ్యాకల్టీ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్ బుధవారం ప్రారంభమైంది. డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లోని సెమినార్ హాల్‌లో ఈ వర్క్‌షాప్‌ను ఎయిమ్‌సర్ డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "నాయకత్వం అనేది ఒక క్షణిక గమ్యం కాదు, నిరంతరంగా సాగిపోతూ ఉండే జీవన ప్రయాణం. లీడర్‌షిప్ కేవలం ఒక నైపుణ్యమే కాదు, ప్రతి రోజూ కొత్తగా నేర్చుకుంటూ ముందుకు సాగే అభ్యాసం. నేర్చుకోవడంలో విరామం తీసుకుంటే, అది మన ముందడుగు ఆగిపోవడమే. నిజమైన లీడర్‌షిప్ అంటే బాధ్యతను స్వీకరించడం, సహజమైన వ్యక్తిత్వంతో ప్రతిబింబించడం. ఇలాంటి వర్క్‌షాప్‌లు ఫ్యాకల్టీకి కొత్త దిశలు చూపించి, వారిని మరింత స్ఫూర్తిదాయకంగా తీర్చిదిద్దుతాయి" అని ఆయన స్పష్టం చేశారు.

చెన్నైని అపోలో హాస్పిటల్స్ నుండి ప్రొఫెసర్ రవి మహాజన్, డా. జుగ్నూ మహాజన్ రిసోర్స్ ఫ్యాకల్టీగా పాల్గొని, అత్యంత ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డా. రమ్యా రామకృష్ణన్, ఏఐఎంఎస్ఆర్, ది అపోలో యూనివర్శిటీకి చెందిన పలు ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

# హరిత పరిరక్షణకు నడుం బిగించలేమా !

అటవీ సంపదలు భూమాతను ఊపిరితిత్తులు. అడవులు పర్యావరణ సమతుల్యతకు పునాది రాళ్లు. అటవీ సంపద తరిగితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. మనం రేపటి తరానికి ఆస్తులు ఇవ్వవచ్చు, కాని పీల్చే గాలి, తాగే నీరు, నడిచే నేల కలుషితం అయితే మన సంపాదన వారి ఆరోగ్యకర మనుగడకు అడ్డుగా నిలుస్తుంది. పర్యావరణం అందరిదీ. దానిని కాపాడే బాధ్యత కూడా మనందరిది. అడవులు, వన్యప్రాణుల రక్షణ బాధ్యలు నిర్వహిస్తున్న సిబ్బంది పలు రకాల ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు, కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సహితం కోల్పోతున్నారు. అటవీ సంపద రక్షణలో ప్రాణాలు కోల్పోతున్న అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట భారత అటవీ మంత్రిత్వశాఖ చొరవతో 11 సెప్టెంబర్ రోజున దేశవ్యాప్తంగా "జాతీయ అటవీ అమరవీరుల దినం (నేషనల్ ఫారెస్ట్ మార్టిర్స్ డే)" పాటించడం 2013 నుంచి ఆనవాయితీగా మారింది. 1730లో మార్వా మహారాజు అభయ్ సింగ్ రాథోర్ ఖేజర్లీ సమీప బిష్ణోయ్ గ్రామంలో చెట్లను నరికి వేయాలని ఒక అసాధారణ, ఆలోచనారహిత నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మహారాజుకు వ్యతిరేకంగా గ్రామ ప్రజలు ఎదురు తిరగడంతో జరిగిన హింసలో 363 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. అటవీ రక్షణలో తమ ప్రాణాలను సహితం త్యాగం చేసిన అటవీ అమరవీరులను గుర్తు చేసుకుంటూ జాతీయ అటవీ అమరవీరుల దినం జరుపుకుంటున్నాం. ఫారెస్ట్ రేంజర్స్, గార్డ్స్, అటవీ అధికారులు లాంటి అటవీ సిబ్బంది నేడు సహితం అటవీ రక్షణలో ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు. అడవుల ప్రాధాన్యాన్ని అవహగాహన పర్చడం, హరిత సంపద చేస్తున్న అమూల్య సేవలను ఏకరువు పెట్టడం, అటవీ స్మగ్లర్లు భరతం పట్టడానికి చట్టాలకు పదును పెట్టడం నిరంతరం జరగాలి. అటవీ పరిరక్షణ హీరాలను పరిచయం చేయడం, పర్యావరణ పరిరక్షణ దళాలను ఏర్పాటు చేయడం, సుస్థిర పరిరక్షణ పద్ధతులను ఆచరణలో పెట్టడం, మొక్కలు నాటడాన్ని ఉద్యమంగా చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ మార్గాలను ప్రచారం చేయడం, అమరవీరుల కుటుంబాలకు బాసటగా నిలవడం, అడవులను శుద్ధి చేయడం, పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో అటవీ సంపదను కాపాడడానికి ప్రణాళికలు అమలు పరచాలి. 2025 జాతీయ అటవీ అమరవీరుల దినం సందర్భంగా మనం అడవుల ద్వారా పలు రకాల ఆహార పదార్థాలను పొందుతున్నాం. అడవులు లేకపోతే శుద్ధమైన గాలి ఉండదని గమనించి ప్రతి ఒక్కరు తమ కనీస బాధ్యతగా అడవుల పరిరక్షణ ప్రచారాలు నిర్వహించాలి. భారత్‌లోకి మొత్తం భూభాగంలో 21 శాతం భూభాగం అటవీ విస్తీర్ణాన్ని కలిగి ఉన్నాయి. ఎంపీ, అరుణాచల్ రాష్ట్రాల్లో అటవీ విస్తీర్ణం అధికంగా, హర్యానాలా అతి తక్కువగా అడవులు ఉన్నాయి. అడవుల ద్వారా ఆహారం, ఆక్సీజన్, వర్షం, పర్యావరణ పురోగతి, నేల పరిరక్షణ, కలప లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని గమనించి హరిత సంపదను కాపాడుకుంటూ రేపటి తరానికి నివాసయోగ్య పర్యావరణాన్ని అందిద్దాం. అడవులు జీవులకు ఆధారం, హరితమే ఆరోగ్యకర వాతావరణానికి పునాది అని నినదిస్తూ వృక్ష సంపదను కాపాడుకుందాం.

## విశాఖకు రూ.553 కోట్లు

విశాఖపట్టణం సెప్టెంబర్ 10, విశాఖ నగరం పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది కూటమి ప్రభుత్వం. ఇప్పటికే ఇక్కడ ఐటీ సంస్థల ఏర్పాటు శరవేగంగా జరుగుతోంది. ఈ తరుణంలో మౌలిక వసతుల కల్పన పై ఫోకస్ పెట్టింది చంద్రబాబు సర్కార్. అత్యాధునిక తరహాలో సాగరనగరంలో మౌలిక వసతుల కల్పన జరగనుంది. మురుగునీటి వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపడుతోంది. అత్యాధునిక పరిజ్ఞానంతో విశాఖ నగరంలో మురుగు అనేది కనిపించకుండా చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా తెలుస్తోంది. ఐటీ పెట్టుబడులకు సంబంధించి ఇప్పటికే చాలా సంస్థలను ఆకర్షించింది. అయితే మరిన్ని పెట్టుబడులు రావాలంటే నగరం సుందరంగా కనిపించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ఆసియాలోనే అతిపెద్ద మురుగునీటి వ్యవస్థను అందుబాటులోకి తేవాలని చూస్తోంది. ఇందుకుగాను రూ.553 కోట్లు ఖర్చు చేయనుంది.ఇప్పుడు దేనికైనా ప్రపంచ బ్యాంకునిధులు చాలా కీలకం. ప్రస్తుతం అమరావతి రాజధాని నిర్మాణానికి సైతం ప్రపంచ బ్యాంకు నిధులు సమకూర్చిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు అదే ప్రపంచ బ్యాంకులో భాగమైన అంతర్జాతీయ ఆర్థిక సంస్థ ఐఎఫ్సి విశాఖలో ఆధునిక మురుగునీటి వ్యవస్థ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలోనే ఐఎఫ్సితో ఒప్పందం చేసుకుంది విశాఖ నగరపాలక సంస్థ. దీంతో దేశంలోని అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి ప్రత్యక్ష రుణం పొందిన మొదటి కార్పొరేషన్ గా విశాఖ నగరపాలక సంస్థ గుర్తింపు దక్కించుకుంది.విశాఖ నగరంలో 100 డివిజన్లు ఉన్నాయి. కొన్ని వందల టన్నుల చెత్త సేకరణ జరుగుతోంది. ఆపై మురుగునీరు అసౌకర్యంగా ఉంది. అదే నీటిని శుద్ధి చేసి వ్యర్థాలను బయటకు విడిచిపెట్టనున్నారు. నగరంలోని శివారు ప్రాంతంగా ఉన్న మధురవాడలో మురుగునీరు శుద్ధి చేసే ఆధునిక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఐఎఫ్సి నుంచి తీసుకున్న రుణాన్ని ఎనిమిది పాయింట్ ఐదు శాతం వడ్డీతో నగరపాలక సంస్థ తిరిగి వాయిదాల పద్ధతిలో చెల్లించనుంది. 15 ఏళ్ల కాలవ్యవధిలో మూడేళ్లు మారటోరియం గా ఉంటుంది. మిగిలిన 12 ఏళ్లలో నగర పాలక సంస్థ ఐ ఎఫ్ సి కి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది రాబోయే 30 సంవత్సరాలలో విశాఖ నగరంలో జనాభా వృత్తిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. భూగర్భ మురుగునీటి నెట్వర్క్ ప్రాధాన్యత అంశంగా తీసుకుని%ౌ% హైయెస్ట్ టెక్నాలజీతో పంపింగ్, లిఫ్టింగ్ స్టేషనులు అందుబాటులోకి రానున్నాయి. ఇలా శుద్ధి చేసిన నీటిని నగరంలో గ్రీనరీ కోసం వినియోగిస్తారు.అయితే ఏపీ ప్రభుత్వం విశాఖ నగరం పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. ఇప్పటికే పర్యాటకంగా అనేక నిర్మాణాలు చేపట్టింది. మొన్ననే నగరంలో డబుల్ డెక్కర్ బస్సులను ప్రారంభించారు చంద్రబాబు. కైలాసగిరిలో దేశంలోనే అతి పెద్ద గాజు వంతెన ఏర్పాటు చేస్తున్నారు. ఐటీ దిగ్గజ సంస్థలు పెద్ద ఎత్తున విశాఖకు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే వారిని మరింత ఆకర్షించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఉల్లి రైతులకు ఊరట...

కర్నూలు, సెప్టెంబర్ 10, ఉల్లి ధరలు.. రైతులను కన్నీరు పెట్టిస్తోంది. ఏపీలో ఉల్లి ధర పాతాళానికి పడిపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరా సాకుకోసం లక్ష రూపాయలకుపైగా ఖర్చు పెట్టినా.. అందులో 20 శాతం కూడా తిరిగి రాలేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కిలో ఉల్లి 6 రూపాయలు, ఇంకొన్ని చోట్ల 2 రూపాయలే పలకటంతో .. కనీసం కూలీల ఖర్చులూ రావడం లేదంటూ రైతులు వాపోతున్నారు..మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్న ఉల్లి రైతులను ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా క్వింటాల్ ఉల్లిని రూ.1200 చొప్పున కొనుగోలు చేయించాలని నిర్ణయించింది. ఒక వేళ వ్యాపారులు ఆ మొత్తం చెల్లించకపోతే, మిగతా మొత్తాన్ని రైతులకు ప్రభుత్వమే చెల్లించనుంది. ఇందుకోసం ధరల స్థిరీకరణ నిధి నుంచి రూ.10 కోట్లు మార్క్ ఫెడ్‌కు విడుదల చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఉల్లి రైతులకు ఊరట కలిగించేలా ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఉల్లికి సరైన ధర లేక.. రైతన్నలు తీవ్ర నష్టాలు చవిచూశారు. ఉల్లిని కొనడానికి వ్యాపారులు ముందుకు రాకపోవటంతో మార్కెట్లోనే వదిలేసిన రైతులు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉల్లి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా ఉల్లి రైతులకు ఉపశమనం కల్పించేలా సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. క్వింటా ఉల్లికి రూ.1200 చొప్పున మద్దతు ధర చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇందుకోసం అడ్వాన్సుగా రూ.10 కోట్ల నిధులు కూడా ఏపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ధరల స్థిరీకరణ నిధి నుంచి రూ.10 కోట్లు మార్క్ ఫెడ్‌కు అడ్వాన్సుగా విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అలాగే కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లి పంటను కొనుగోలు చేసేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్‌ను అధ్యక్షుడిగా నియమించింది.రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి క్వింటా రూ.1200 మద్దతు ధరతో కొనుగోలు చేయించనున్నారు. ఒకవేళ వ్యాపారులు అంతకంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తే.., ఆ మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. వ్యాపారులు, మార్క్‌ఫెడ్ కలిసి కొనుగోలు చేసేలా శనివారం నుంచి కర్నూలు మార్కెట్ యార్డులో ప్రయోగాత్మకంగా ఈ విధానం అమలు చేస్తున్నారు. అయితే ఇక్కడ కూడా సమస్యలు ఎదురవుతున్నాయి. కొత్త విధానంలో తొలుత రైతుల నుంచి ఉల్లిని వ్యాపారులు ఓ ధరను కొంటారు. అయితే ఆ ధర మార్క్ ఫెడ్ నిర్ణయించిన ధర కంటే తక్కువగా ఉంటే.. ఆ మొత్తాన్ని రైతులకు మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే వ్యాపారులు ఎప్పుడు పంటను కొంటారనేదీ క్లారిటీ లేకపోవటంతో మార్కెట్ యార్డులో రైతులు ఎదురు చూడాల్సి వస్తోంది.ఒకవేళ కొనుగోలు చేసినప్పటికీ.. ఆ సరుకు మార్కెట్ దాటించేవరకూ రైతులే బాధ్యత తీసుకోవాలని వ్యాపారులు చెప్తున్నారు. దీంతో పంటను అమ్ముకున్న తర్వాత కూడా ఉల్లి రైతులకు మార్కెట్ యార్డులో పడిగాపులు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో సకాలంలో ఉల్లిని కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.వేగంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు ఉల్లి రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామంటున్న ప్రభుత్వం.. ఉల్లి రైతుల కోసం కోల్డ్ స్టోరేజీలు అందుబాటులో ఉంచుతామని చెప్తోంది. అలాగే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లకు తరలించాలని ఆలోచనలు చేస్తోంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈవీఎంలు

విజయవాడ, సెప్టెంబర్ 10, ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఈవీఎంలతో నిర్వహించాలన్న ఆలోచనలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సహాని ఉన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెడతామని ఆమె తెలిపారు. ప్రభుత్వం అంగీకరిస్తే ఈవీఎంల కొనుగోలు సహా ఇతర లాంఛనాలు పూర్తి చేసే అవకాశం ఉంది. ఇప్పటికే మహారాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈవీఎంలతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయని.. ఎస్ఈసీ నివేదిక సిద్ధం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. మన దేశంలో స్థానిక సంస్థలు (పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్లు 2000ల నుంచి విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. మధ్యప్రదేశ్, బీహార్, మహారాష్ట్రలోని ఇటీవలి ఎన్నికల్లో కూడా ఈవీఎంలు ఉపయోగించారు. 2024 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్‌లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈవీఎంలు ,వోటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రెయిల్ ఉపయోగించింది. మొత్తం 23,000కి పైగా గ్రామ పంచాయతీల్లో ఈవీఎంలతో ఎన్నికలు జరిగాయి. 2021 సెప్టెంబర్–డిసెంబర్‌లో బీహార్‌లో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. మొత్తం 8,000కి పైగా గ్రామ పంచాయతీలు, 534 పంచాయత్ సమితులు, 39 జిల్లా పరిషత్‌లకు ఈవీఎంలు ఉపయోగించారు. 2022 డిసెంబర్‌లో ముంబై, పూణే, నాగ్‌పూర్ వంటి 27 మున్సిపల్ కార్పొరేషన్లు, 26 జిల్లా పరిషత్‌లు, 118 పంచాయత్ సమితులకు ఎన్నికలు జరిగాయి. అన్ని చోట్లా ఈవీఎంలు వాడారు. అన్ని చోట్ల ఎన్నికలు శాంతియుతంగా జరిగాయి. ఈవీఎంలు సమర్థవంతంగా పనిచేశాయి. వోటింగ్ ప్రక్రియ సజావుగా జరిగి ఓటింగ్ పెరిగిందని అధికారులు తెలిపారు. అయితే అన్ని రాష్ట్రాల్లో ఓడిపోయిన పార్టీలు ఈవీఎంలపై ఆరోపణలు చేశాయి. "ఈవీఎంలలో మానిప్యులేషన్" జరిగిందని ఫలితాలు "రిగ్గింగ్డ్" చేశారని ఆరోపించాయి. ఎన్నికల తర్వాత కొన్ని కేసులు కోర్టుల్లో వేసారు, కానీ %ాజుజ% "ఎలాంటి మానిప్యులేషన్ లేదు" అని తేల్చింది. మూడు రాష్ట్రాల్లో కొన్ని పార్టీలు "ఈవీఎంలలో ఫ్రాడ్" ఆరోపించి, "పేపర్ బాలట్లు" డిమాండ్ చేశాయి. ఎన్నికల తర్వాత కొన్ని ప్రాంతాల్లో రీ–పోలింగ్ జరిగింది. సుప్రీం కోర్టు కూడా %జుజ×%కి ఈవీఎంల భద్రతపై సూచనలు ఇచ్చింది. ఫీడ్‌బ్యాక్ ఎక్కువగా రాజకీయ వివాదాలతో ముడిపడి ఉంది.ఏపీలో ముందస్తుగా మూడు నెలల ముందుగానే ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్న ఎస్ఈసీ.. ఈవీఎంలు వాడాలంటే అన్నిపార్టీల అభిప్రాయాలు తెలుసుకోవాల్సి ఉంటుంది. అయితే రాజకీయ పార్టీలు అంగీకరించడం కష్టమన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఈవీఎంలపై వైసీపీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో బ్యాలెట్ ఓట్ల ద్వారానే వైసీపీకి బుద్ధి చెప్పాలని టీడీపీ కూడా అనుకుంటోంది. అందుకే ఏపీలో రాజకీయ పార్టీలు స్థానిక ఎన్నికలను బ్యాలెట్ల ద్వారానే నిర్వహించాలని డిమాండ్ చేసే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

కూటమిలో టెన్షన్.. టెన్షన్

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియరైంది. దానికి సంబంధించి సర్కార్‌కు పలు సూచనలు ఇచ్చింది రాష్ట్ర ఎన్నికల కమిషన్. మున్సిపల్, పంచాయితీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎలక్షన్స్‌కు సిద్ధం కావాలంటూ%ౌ% ఒక షెడ్యూల్‌తో కూడిన వివరాలు అందజేసింది కమిషన్. వచ్చే ఏడాది జనవరిలోపు మున్సిపాలిటీలకు, ఆ తర్వాత జులైలోపు పంచాయతీలు, జడ్పిటిసి%ౌ%.ఎంపిటిసీలకు ఎన్నికలు జరపాలని సూచించింది. దీంతో అధికార యంత్రాంగం కూడా ఆ దిశగా అడుగులు వేయబోతోంది. అదంతా ఒక ఎత్తయితే%ౌ%. ఎన్నికల సంఘం నిర్ణయం తర్వాత కూటమి పార్టీల్లో కొత్త చర్చ మొదలైందట. మూడు పార్టీల నడుమ ఎంత వరకు సయోధ్య ఉందన్న విషయంలో వాళ్ళకే అనుమానాలు ఉన్నట్టు తెలుస్తోది. నిస్సందేహంగా%ౌ% పై స్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకత్వాల మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవని, అదే కిందికి వచ్చేసరికి ప్రశ్నార్ధకమేనన్న చర్చ నడుస్తోంది పొలిటికల్ సర్కిల్స్‌లో. గ్రామ, మండల స్థాయిలో%ౌ%, కొన్ని చోట్లయితే నియోజకవర్గ లెవల్‌లో కూడా మూడు పార్టీల మధ్య అనైక్యత కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని అంటున్నారు.కూటమి స్థానిక నేతల మధ్య సఖ్యత చాలా తక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో%ౌ%. లోకల్ బాడీస్ ఎన్నికల్ని ఎలా ఎదుర్కోవాలి, ఓటింగ్ మీద దాని ప్రభావం ఎలా ఉంటుందన్న చర్చ జరుగుతోందట నేతల మధ్య. ఇలాంటి వాతావరణంలో అసలు క్యాడర్ కలిసి పనిచేస్తుందా? వాళ్ళకని వీళ్ళు, వీళ్ళకని వాళ్ళు అలకలు, పంతాలతో మొదటికే మోసం తెస్తారా అన్న ఆందోళన సైతం పెరుగుతున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలైంది. ఇప్పటివరకు పై స్థాయిలో ఐక్యత బానే ఉన్నా..కింది లెవల్‌లో మాత్రం కొన్ని చోట్ల క్యాడర్, లీడర్స్ రగిలిపోతున్నపరిస్థితి కనిపిస్తోంది. ఇదే ఇప్పుడు ముఖ్య నాయకుల్ని టెన్షన్ పెడుతున్నట్టు తెలుస్తోంది. ఒక పక్క యూరియా కొరత ఆందోళనలు, రైతులు రోడ్డెక్కడం లాంటివి కంగారు పెడుతున్నాయట.ఈ ప్రభావం కూడా స్థానిక ఎన్నికలపై పడుతుందా అన్న అనుమానాలు ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో టీడీపీ జనసేన మధ్య ఐక్యత పై అనేక అనుమానాలు ఉన్నాయంటూ స్వయంగా రెండు పార్టీల ముఖ్య నేతల మధ్యనే మాటలు నడుస్తున్నాయట. ప్రధానంగా%ౌ%. ఉమ్మడి ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో టీడీపీ జనసేన నేతల మధ్య క్షేత్ర స్థాయిలో సమన్వయం కుదరడం లేదని తెలుస్తోంది.ఇదే పరిస్థితి కంటిన్యూ అయితే స్థానిక ఎన్నికలపై ప్రభావం చూపిస్తుందన్న భయాలు పెరుగుతున్నాయట. ప్రభుత్వం భారీ ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా%ౌ%.జనంలోకి సరిగ్గా తీసుకు వెళ్లలేకపోతున్నామని, ఎమ్మెల్యేలు కూడా ఈ విషయంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదని ఇటీవల సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో ఎన్నికలకు వెళ్ళాలి. ఇలా అయితే ఎలాగంటూ%ౌ% తాజా క్యాబినెట్ మీటింగ్ తర్వాత సీఎం మంత్రులతో అన్నట్టు సమాచారం. ఎమ్మెల్యేలు, మంత్రులు అలర్ట్‌గా ఉంటేనే%ౌ%..కింది స్థాయిలో క్యాడర్ సరిగ్గా ఉంటుందని సీఎం అన్నట్టు తెలిసింది. ప్రభుత్వం..ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటన్నిటినీ జనంలోకి తీసుకు వెళ్తేనే స్థానికం లో మంచి ఫలితాలు వస్తాయని అంటున్నారు మాడు పార్టీల పెద్దలు. అందుకు తగ్గట్టు కింది స్థాయిలో సమన్వయం పెంచేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేయాలనుకుంటున్నారట కూటమి పెద్దలు

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 10:**మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రజక సంఘ జిల్లా అధ్యక్షుడు తంగేళ్లపల్లి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం నైజాం ప్రభుత్వం మరియు భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి భూమి దున్నేవారికి భూమిపై హక్కులను సాధించేలా చేసిందని అన్నారు. సాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల కోసం మనమంతా కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మందమర్రి టౌన్ ప్రెసిడెంట్ గంగరాజుల రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘపు హనుమంతు, ఉపాధ్యక్షులు మౌస్కే చందర్, మహిళా అధ్యక్షురాలు కళావతి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు భాగ్య రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## దళిత సమ్మేళన సభ ను జయప్రదం చేయండి

, గోనెగండ్ల సెప్టెంబర్ 10 బుధవారం ఈనెల 13న ఎమ్మిగనూరు పట్టణంలో కుర్ణి కళ్యాణ మండపం నందు పార్టీలకతీతంగా తలపెట్టిన "దళిత సమ్మేళన సభ" కు మాల, మాదిగ,బేడ, బుడగజంగాలు, ఎరుకుల సామాజిక వర్గాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ లు పిలుపునిచ్చారు. వారు బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్ల ఎస్సీ కాలనీలో డప్పు కళాకారుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు కరుణాకర్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ముందుగా దళిత సమ్మేళన సభ కరపత్రంలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దళితులు పోరాటాలతో సాధించుకున్న అంబేద్కర్ భవన స్థలంలో నిధులు కేటాయించి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువనేత నవీన్ యాదవ్ ను సన్మానించిన గుంట శ్రీశైలం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 10:**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికల పోటీకి కాంగ్రెస్ టికెట్ ను ఆశిస్తున్న నవీన్ యాదవును మందమర్రి కు చెందిన కాంగ్రెస్ నాయకుడు గంట శ్రీశైలం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గంట శ్రీశైలం మాట్లాడుతూ నవీన్ యాదవ్ కొద్ది రోజుల క్రితం హైదరాబాదు యూసఫ్ గూడ లో 2000 మందికి సామూహిక శ్రీమంతం మరియు అన్న ప్రసన్న కార్యక్రమాలను నిర్వహించి వివిధ రికార్డులతో పాటు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డును పొందడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి నవీన్ యాదవ్ చేసిన సేవలను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం రానున్న జూబ్లీహిల్స్ మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి పోటీలో నిలిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజాసేవలో పాల్గొని వివిధ రికార్డులను బ్రేక్ చేస్తున్నాం యువ నాయకుడు నవీన్ యాదవ్ ను తన వంతుగా సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమలరెడ్డి, రాగిడి రామిరెడ్డి, కత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారిన వారికి వద్దే..వద్దు

కాకినాడ, సెప్టెంబర్ 10, ఏ రాజకీయ పార్టీ కైనా క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తలు ముఖ్యం. వారిని విస్మరిస్తే మూల్యం ఏ స్థాయిలో ఉంటుందో మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చవిచూసింది. ఓవైపు వాలంటీర్లు, మరోవైపు సచివాలయాలు, ఇంకోవైపు ఐపాక్, ఆపై సోషల్ మీడియా.. వీటినే నమ్ముకున్నారు జగన్మోహన్ రెడ్డి. కానీ క్షేత్రస్థాయిలో పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలను విడిచిపెట్టారు. దాని మూల్యం చెల్లించుకున్నారు మొన్నటి ఎన్నికల్లో. అయితే అదే తప్పిదం వద్దని ఏపీ సీఎం చంద్రబాబును కోరుతున్నారు కూటమి పార్టీల శ్రేణులు. ముఖ్యంగా టిడిపి శ్రేణులు అయితే.. తొలి ప్రాధాన్యం తమకే ఇవ్వాలని కోరుతున్నారు. మలి ప్రాధాన్యం కూటమి శ్రేణులకు ఇవ్వాలని సూచిస్తున్నారు. బయట పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తే జగన్మోహన్ రెడ్డికి పట్టిన గతి తప్పదని హెచ్చరిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అగ్ర తాంబూలం ఇవ్వాలని కోరుతున్నారు.వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు ప్రారంభించింది. ఈ తరుణంలో అన్ని పార్టీల్లో ఆశావహుల సందడి ప్రారంభం అయ్యింది. ఎవరికి వారే ప్రయత్నాలు మొదలుపెట్టారు కూడా. అయితే చాలామంది ఇతర పార్టీల నుంచి టిడిపిలో చేరిన వారు అప్పుడే ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే పొత్తులో భాగంగా మూడు పార్టీల నేతలు పదవులు కోరుకుంటున్నారు. ఇప్పుడు ఎన్నికల అనంతరం చాలామంది నేతలు టిడిపిలో చేరారు. జనసేనతో పాటు బిజెపిలో చేరిన వారు కూడా ఉన్నారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత.. ఎన్నికలకు ముందు వైసీపీ ఓటమి ఊహించి వచ్చిన వారికి.. స్థానిక సంస్థల్లో ప్రాధాన్యం ఇస్తే మాత్రం ఊరుకునేది లేదని టిడిపి నేతలు హెచ్చరిస్తున్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి.. పార్టీ జెండా పట్టి తిరిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. అలా జరగకుంటే పార్టీకి నష్టం తప్పదని ఇప్పటినుంచే హెచ్చరిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సన్నాహాలు ప్రారంభమయ్యాయని తెలిసిన నాటి నుంచి.. సోషల్ మీడియా వేదికగా టిడిపి నేతలు సొంత పార్టీకి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. అటు తరువాత కూటమి పార్టీలకు ప్రయారిటీ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థానిక సంస్థలకు సంబంధించి ఏకగ్రీవాలు జరిగాయి. చివరకు జడ్పిటిసిలను సైతం ఏకగ్రీవం చేసుకున్నారు. అయితే అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరు.. పార్టీకి ఎన్నికల్లో బాగా మైనస్ చేసింది. అప్పట్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి అప్పటి ఎమ్మెల్యేలు ప్రాధాన్యమిచ్చారు. తమకంటూ ఒక సొంత వర్గం తయారు చేసుకోవాలన్న ఆలోచనలో అప్పట్లో అలా చేశారు. దీంతో నిజంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి ఇది రుచించలేదు. అప్పటికే వాలంటీర్ సిస్టంతో వైసీపీ నాయకులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నారు. తమ కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కకపోవడంతో ఆవేదనతో ఉండేవారు. దీనికి తోడు స్థానిక సంస్థల్లో తమకు అవకాశం దక్కుతుందని భావించారు. కానీ అప్పటివరకు ఇతర పార్టీల్లో ఉన్నవారు వైసీపీలో చేరి అవకాశాలను ఎగురేసుకుపోయారు. దీంతో తీవ్ర నైరాశ్యంలో కూరుకుపోయారు వైసీపీ శ్రేణులు. ఆ ప్రభావం సార్వత్రిక ఎన్నికల్లో కనిపించింది. పార్టీ దారుణ పరాజయానికి కారణం అయింది.

ఎన్నికలకు ముందు చాలామంది వైసిపి నేతలు టిడిపిలోకి వచ్చారు. జనసేనలో ఎక్కువ శాతం వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకత్వం చేరింది. అయితే ఫలితాలు వచ్చిన తర్వాత సైతం చాలామంది ఈ మూడు పార్టీల్లో చేరారు. కేసుల భయంతో కొందరు.. అవినీతి కేసులు ఎదురవుతాయని మరికొందరు.. ఇబ్బందికర పరిస్థితులను అధిగమించేందుకు ఇంకొందరు.. ఇలా చాలామంది చేరారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన రావడంతో వారంతా ఇప్పుడు పదవుల కోసం సిద్ధపడుతున్నారు. దీంతో ఎప్పటినుంచో పార్టీ కోసం కష్టపడుతున్న వారు ఇప్పుడు ఆందోళనకు గురవుతున్నారు. అందుకే తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘకాలం ప్రయాణం చేసిన వారికి మాత్రమే అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి నారా లోకేష్ దృష్టి పెట్టాలని సోషల్ మీడియా వేదికగా చాలామంది విజ్ఞప్తి చేస్తుండడం విశేషం. మరి వీరి విన్నపాలను హై కమాండ్ పరిగణలోకి తీసుకుంటుందో? లేదో? చూడాలి.

# జగన్ పై దృష్టి పెట్టిన కాంగ్రెస్

విజయవాడ, సెప్టెంబర్ 10, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెల్ఫ్ గోల్ వేసుకున్నట్లు కనిపిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తటస్థంగా ఉండాల్సింది పోయి ఏరి కోరి కష్టాలు తెచ్చుకుంది. బిజెపి అడిగిందే తడువుగా ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. ఒక్క మాటలో చెప్పాలంటే ఎదురెళ్లి సహకరించింది. అయితే ఇప్పుడు ఎన్డీఏ నుంచి ఏ విధమైన సహకారం అందుతుందా? అన్నది చర్చకు దారితీస్తోంది. కానీ కేసులకు భయపడి రాజీ పడిపోయారని జగన్ పై కాంగ్రెస్ పార్టీ విరుచుకుపడుతోంది. అయితే ప్రధానంగా బిజెపిని వ్యతిరేకించే ప్రతి పార్టీకి ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శత్రువుగా మారింది. వాస్తవానికి తటస్థంగా ఉంటామంటే బిజెపి సైతం జగన్ విషయంలో ఉదాసీనంగా ఉండేది. కానీ జగన్ మాత్రం ఎన్డీఏ అభ్యర్థికి సహకరించి.. దేశవ్యాప్తంగా ఉన్న బిజెపి వ్యతిరేక పార్టీలకు ప్రత్యర్థికి మించి శత్రువు అయ్యారుముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి పై తీవ్ర ఆగ్రహంతో ఉంది. గతంలో ఏపీలో ప్రత్యేక పార్టీని ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీని దారుణంగా దెబ్బతీశారు జగన్. తద్వారా జాతీయస్థాయిలో సైతం తెలుగు రాజకీయ ప్రభావం కాంగ్రెస్ పార్టీ పై పడింది. కాంగ్రెస్ పార్టీ వైయస్ కుటుంబానికి ఎనలేని ప్రాధాన్యమిస్తే.. జగన్మోహన్ రెడ్డి దారుణంగా తమను వంచించారని కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఆగ్రహించింది. అయితే ఏపీలో జగన్మోహన్ రెడ్డి ఓడిపోయిన తర్వాత.. చంద్రబాబు ఎన్డీఏకు కీలక భాగస్వామిగా మారిన తర్వాత.. జగన్ విషయంలో కాంగ్రెస్ పార్టీలో కొంత సానుకూల వైఖరి కనిపించింది. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడే సూచనలు కనిపిస్తుండగా.. ఏపీలో జగన్మోహన్ రెడ్డిని చేరతీయడం ద్వారా పూర్వ వైభవం పొందవచ్చు అని కాంగ్రెస్ ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం నడిచింది. అయితే చేజేతులా ఆ అవకాశాన్ని జారవిడుచుకున్నారు జగన్మోహన్ రెడ్డి.ప్రతి పది, 15 సంవత్సరాలకు పొలిటికల్ ట్రెండ మారుతుంది. ఈ విషయంలో ఎవరు అతీతం కాదు. ఈ డిజిటల్ యుగంలో మనిషి ఆలోచనలు శరవేగంగా మారుతున్నాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 2014 వరకు ఆ పార్టీయే కేంద్రంలో అధికారంలో ఉంది. సంక్లిష్ట పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మరోసారి తన పూర్వవైభవాన్ని చాటుకుంది. 2014లో మోడీ నేతృత్వంలోని బిజెపి హవా ప్రారంభం అయింది. 2019లో అయితే ఎవరి సాయం అక్కర్లేకుండా అధికారంలోకి వచ్చింది. 2024లో మాత్రం మెజారిటీకి దూరంగా నిలిచిపోయింది. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బలపడినట్లు కనిపిస్తోంది. అంతకుమించి బిజెపి వ్యతిరేక పార్టీలో కసి వ్యక్తం అవుతోంది. తద్వారా బిజెపిని గద్దె దించాలన్న ప్రయత్నాలు చాలా జరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి ఎలా ఉండాలి. ఏ కూటమితో ప్రమేయం లేకుండా తటస్థంగా నైనా ఉండాలి. లేకుంటే ఇండియా కూటమికి జై కొట్టాలి.జగన్మోహన్ రెడ్డి ఎన్డీఏ(కూటమి అభ్యర్థికి మద్దతు తెలిపారు. ఆయన గెలుస్తారు. కానీ జగన్మోహన్ రెడ్డికి వచ్చే ప్రయోజనం ఏంటి? అంటే కేవలం కేసుల ఉపశమనం. ఇప్పుడు దానినే హైలెట్ చేస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు ఉన్న అపవాదులు చాలవన్నట్టు.. కాంగ్రెస్ పార్టీ అదే పనిగా ప్రచారం చేస్తోంది. జగన్ వెన్నెముక లేని నాయకుడిగా అభివర్ణిస్తోంది. కేసుల గురించి బిజెపికి సరెండర్ అయ్యారని.. చరిత్ర మిమ్మల్ని క్షమించదు అంటూ.. కాంగ్రెస్ పార్టీ ఏపీ ఇంచార్జ్ మాణిక్కం ఠాగూర్ తీవ్ర విమర్శలు చేశారు. జగన్ సిబిఐ కేసులకు భయపడే ఎన్డీఏకు మద్దతు ఇచ్చారని ఆరోపించారు. ఇది ఏపీ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని.. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే జగన్ ఇలా చేశారని అన్నారు. ఇదే విషయంపై సంచలన ట్వీట్ చేశారు మాణిక్కం ఠాగూర్. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక తర్వాత జగన్మోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఉతికి ఆరేయనుంది. మరోవైపు జాతీయ స్థాయిలో సైతం ఇతర పార్టీల మద్దతు జగన్కు దక్కే అవకాశం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల భయం కూడా అదే.

# ఉద్యోగాల జాతర...

రాజమండ్రి, సెప్టెంబర్ 10, ఏపీకి భారీగా పరిశ్రమలు వస్తున్నాయి. పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం ఏపీని కేంద్రంగా చేసుకొని పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీలో మరో భారీ పెట్టుబడికి లైన్ క్లియర్ అయ్యింది. ఏకంగా రూ.70 వేల కోట్లతో ఓ పరిశ్రమ రాబోతోంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి లో మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పై కేంద్రమంత్రి కీలక ప్రకటన చేశారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ఫ్యాక్టరీకి అవసరమైన అన్ని అనుమతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేశాయని చెప్పారు. ఢిల్లీలో జరిగిన ఉక్కు సదస్సులో ఈ కీలక ప్రకటన చేశారు కేంద్ర సహాయ మంత్రి. ఫ్యాక్టరీ ఏర్పాటు పై ఫుల్ క్లారిటీ ఇచ్చారు.అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో అర్సెలార్ మిట్టల్, నెప్పం స్టీల్స్ కలిపి భారీ ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయబోతున్నాయి. రూ. 1.47 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టనున్నాయి. మొదటి దశలో రూ.70 వేల కోట్లతో 7.3 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి చేయనున్నారు. ముడి ఖనిజం సరఫరా కోసం ఎన్ఎండిసి తో ఒప్పందం కుదిరింది. నక్కపల్లి మండలం రాజయ్యపేట దగ్గర 2200 ఎకరాల భూమిని కర్మాగారం కోసం కేటాయించారు. ప్లాంట్ నిర్మాణం మొదటి దశలో 20 వేల మందికి ఉపాధి లభించనుంది. రెండో దశలో ఉత్పత్తి సామర్థ్యాన్ని 10.5 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచనున్నారు. 60 :40 నిష్పత్తితో ఆ రెండు స్టీల్ సంస్థలు పెట్టుబడులు పెట్టనున్నాయి. మొదటి దశలో భాగంగా నాలుగేళ్లలో 70 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రతిపాదించారు. 2029 జనవరి నాటికి మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.రెండో దశలో రూ.80,000 కోట్ల వరకు పనులు చేపట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 203 నాటికి పనులు పూర్తి చేయాలని.. తద్వారా మరో 35 వేల మందికి ఉపాధి దక్కుతుందని అంచనా వేస్తున్నారు. 2035 నాటికి నాలుగు వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కేంద్రమంత్రి ప్రకటనతో త్వరలో శంకుస్థాపన చేసే అవకాశం ఉంది. ఈ స్టీల్ ఫ్యాక్టరీకి అనుసంధానంగా పోర్టును కూడా అభివృద్ధి చేయనున్నారు. తద్వారా స్టీల్ ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేందుకు వీలుంటుంది. దాదాపు రూ.6000 కోట్ల రూపాయలతో ఈ పోర్టు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పోర్టు నిర్మాణానికి 150 ఎకరాల భూమిని కేటాయించారు. ఇది పూర్తయిన వెంటనే మరో పోర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనికోసం సైతం 170 ఎకరాల భూమిని కేటాయించనున్నారు. దాదాపు 12 బెర్త్ లతో పోర్టు నిర్మాణం జరగనుంది. ఈ పోర్టుల నిర్మాణం ద్వారా కూడా పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉంది.

# భారత్ నుంచి ఇజ్రాయెల్ నేర్చుకోవాల్సింది ఇదే

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10, ఇజ్రాయెల్%-%ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం చేశానని, హమాస్‌పైనా దాడులు ఆపేశానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకుంటున్నారు. కానీ ఇజ్రాయెల్ మాత్రం వీలు చిక్కినప్పుడల్లా హమాస్‌పై దాడి చేస్తోంది. గాజాను ఇప్పటికే ధ్వంసం చేసింది. గ్రేటర్ ఇజ్రాయెల్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. దాదాపు రెండేళ్లుగా కొనసాగుతున్న దాడులతో గాజా పూర్తిగా ధ్వంసమైంది. ఇటు ఇజ్రాయెల్ కూడా ఆర్థికంగా నష్టపోయింది. ఇలాంటి తరుణంలో జెరూసలెం పోస్ట్, ఇజ్రాయెల్‌కు సంబంధించిన ప్రముఖ మీడియా సంస్థ, ఇటీవల ఇజ్రాయెల్‌కు భారత్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించింది. భారత్ తన పొరుగు దేశమైన పాకిస్తాన్‌తో సంబంధాలలో వ్యవహరించే విధానాన్ని ఉదాహరణగా చూపుతూ, ఇజ్రాయెల్ తన విధానాలను పునఃపరిశీలించాలని సలహా ఇచ్చింది.ఇజ్రాయెల్ దశాబ్దాలుగా పొరుగు దేశాలతో ఉద్రిక్త సంబంధాలు, సైనిక ఘర్షణలు, భద్రతా సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ నిరంతర ఘర్షణలు దేశంలో ఆర్థిక, సామాజిక, మరియు రాజకీయ రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. నిరంతర సైనిక ఆపరేషన్లు ఇజ్రాయెల్ ఆర్థిక వనరులను గణనీయంగా ఖర్చు చేస్తున్నాయి. రక్షణ బడ్జెట్‌లో పెరుగుదల, పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులను పరిమితం చేస్తోంది. నిత్యం కొనసాగుతున్న దాడులు, ప్రతిదాడులు పౌరులు, సైనికుల ప్రాణనష్టానికి దారితీస్తున్నాయి, ఇది సామాజిక అస్థిరతను పెంచుతోంది. భద్రతా ఆందోళనలు విదేశీ పెట్టుబడులను నిరుత్సాహపరుస్తున్నాయి, ఫలితంగా కొత్త పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయి. ఆర్థిక అస్థిరత, పరిశ్రమల కొరత కారణంగా దేశంలో స్థూల ఆదాయం తగ్గుతోంది, ఇది ప్రజల జీవన ప్రమాణాలపై ప్రభావం చూపుతోంది.జెరూసలెం పోస్ట్ భారత్‌ను ఆదర్శంగా సూచించడం వెనుక భారత్ యొక్క విధానాలు, ముఖ్యంగా పాకిస్తాన్‌తో సంబంధాలలో చూపే వ్యూహాత్మక సంయమనం ఉంది. భారత్ తన రాజకీయ, సైనిక, మరియు దౌత్యపరమైన విధానాల ద్వారా సమతుల్యతను కాపాడుతోంది. భారత్, పాకిస్తాన్‌తో సంబంధాలలో ఎప్పుడు, ఎలా స్పందించాలో జాగ్రత్తగా ఎంచుకుంటుంది. 2019 పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్ ఒక లక్ష్య%-%ఆధారిత, నియంత్రిత చర్యగా ఉంది, ఇది విస్తృత యుద్ధానికి దారితీయలేదు. భారత్ ఇరాన్, ఇజ్రాయెల్, ఇతర మధ్యప్రాచ్య దేశాలతో సమతుల్య సంబంధాలను కొనసాగిస్తోంది. ఇది అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు విశ్వసనీయతను తెచ్చిపెట్టింది. భారత్ ఆర్థిక సంస్కరణలు, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంపై దృష్టి సారించడం ద్వారా దేశీయ పరిశ్రమలను బలోపేతం చేస్తోంది. ఇది ఉపాధి అవకాశాలను పెంచి, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తోంది.

# పండుగ బూస్టర్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (న్యూస్ పల్స్ జీఎస్టీ సంస్కరణల కోసం తీసుకున్న నిర్ణయాల సమయంలో భారత ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహకంగా మారే ఓ వార్త వచ్చింది. పండుగల సీజన్ అంటే రాబోయే 3 నెలల్లో సెప్టెంబర్ నుండి నవంబర్ మధ్య దేశంలోని పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు దాదాపు 2.19 లక్షల కోట్లు (సుమారు 24.8 బిలియన్ డాలర్లు) ఖర్చు చేయబోతున్నారు. లోకల్ సర్కిల్స్ సర్వే నివేదిక ప్రకారం.. గత సంవత్సరం కంటే ఈ సంఖ్య దాదాపు 18 శాతం ఎక్కువ. గత ఏడాది ఇదే సమయంలో పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు రూ.1.85 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. అంటే ఈసారి అదే సమయంలో ప్రజలు దాదాపు రూ.73000 కోట్లు ఎక్కువ ఖర్చు చేయనున్నారని సమాచారం.సర్వే సమయంలో దేశవ్యాప్తంగా 319 జిల్లాలను కవర్ చేశారు. దాదాపు 44 వేల ఇళ్లలోని 2 లక్షల మంది ప్రజలను అడిగి అభిప్రాయాన్ని సేకరించారు. ఈ సర్వేలో దాదాపు మూడింట ఒక వంతు మంది పురుషులు, ఐదుగురిలో ఇద్దరు మహిళలు తమ అభిప్రాయాలను షేర్ చేసుకున్నారు. ఇందులో టైర్-1, టైర్-2 నగరాల నుండి 70 శాతం మందిని కొత్తగా చేర్చగా, మిగిలిన వారు టైర్-3, టైర్-4కి చెందిన వారు ఉన్నారు. వీరందరి మొత్తం సగటు అంచనా వ్యయం దేశంలోని పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలు, వారి సగటు ఖర్చు నమూనాల ఆధారంగా లెక్కించారు.దాదాపు 15 శాతం మంది తమ చేస్తున్న ఖర్చు రూ.50 వేల నుండి రూ.1 లక్ష వరకు ఉండవచ్చని సూచించారు. అయితే 25 శాతం మంది రాబోయే 3 నెలల్లో పండుగల సీజన్‌లో రూ.20 వేల నుంచి 50 వేల రూపాయల వరకు ఖర్చు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా, పండుగల సీజన్‌లో ఖర్చు పెరగడానికి కారణం పట్టణ ప్రాంతాల్లోని కుటుంబాలు దాదాపు రూ.20 వేలకు పైగా ఏదో రూపంలో ఖర్చు చేయాలని ప్లాన్ చేయడమే కారణమని నివేదిక పేర్కొంది. ఇది గత సంవత్సరం కంటే దాదాపు 11 శాతం ఎక్కువ అని నివేదికలు చెబుతున్నాయి.పండుగల సీజన్ లో ఖర్చు పెరగడానికి ఆదాయం పెరగడం, అదే సమయంలో ఈ-కామర్స్ అమ్మకాలు పెరగడమే కారణమని నివేదికలో వెల్లడైంది. ఈ సంవత్సరం రక్షాబంధన్ లో ప్రజలు చేసిన ఖర్చు కూడా గత సంవత్సరం కంటే 75 శాతం ఎక్కువ. గత సంవత్సరం రూ.12000 కోట్లతో పోలిస్తే ఈ ఏడాది 2025లో రూ.21000 కోట్లకు పెరిగిందని సర్వేలో పేర్కొన్నారు.

## మరమ్మత్తులెప్పుడు

నిజామాబాద్, సెప్టెంబర్ 10, కామారెడ్డి పట్టణంలో పలు రోడ్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు పూర్తిగా మూడు చోట్ల సీసీ రోడ్డు ధ్వంసం అయింది, ద్విచక్ర వాహనాలు గాని, ఫోర్ వీలర్స్ వాహనాలు, నడుచుకుంటా వెళ్లేందుకు కూడా రోడ్డు అనువుగా లేకుండా గుంతలు పడ్డాయి.భారీ వరదల వల్ల రోడ్లు కొట్టుకుపోయాయి.వరదల వల్ల కొట్టుకపోయిన రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్న మున్సిపల్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు కామారెడ్డి స్మశాన వాటికకు వెళ్లే రోడ్డు గురించి మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. కనీసం ఈ రోడ్డు దుస్థితి గురించి కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లలేదంటే మున్సిపల్ అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారు అర్థం చేసుకోవచ్చు. ప్రతిరోజు ఒకటి రెండు శవాలు ఈ స్మశాన వాటికకు వస్తున్నాయి. స్మశానానికి శవాన్ని తీసుకు రావడానికి ఎంతో మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.అంతేకాకుండా వారి బంధువులు నడుచుకుంటూ వెళ్లాలంటే కూడా వెళ్లలేని దుస్థితి నెలకొంది. గత 15 రోజులుగా రోడ్డు ధ్వంసమైన తాత్కాలిక మరమ్మతులు కూడా మున్సిపల్ అధికారులు చేపట్టలేదు. కనీసం ఆ రోడ్డు వైపు కన్నెత్తి చూడలేదు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారుల తీరుపై కామారెడ్డి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరానికి ఉపయోగపడే స్మశాన వాటిక రోడ్డు మరమ్మత్తులపై నిర్లక్ష్యం వహించడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కనీసం తాత్కాలిక మరమతమైన చేపట్టి స్మశానానికి వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లకుండా కప్పిపుచ్చుకోవడం పై మున్సిపల్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిసి రోడ్లు ధ్వంసం కావడంతో నడుచుకుంటూ వెళ్లేందుకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయి. కనీసం మొరం పోసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# దిగొస్తున్న అమెరికా..



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (న్యూస్ పల్స్ భారత్ మీద 50 శాతం టారిఫ్ అమలుచేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను పరిష్కరించడానికి, వాణిజ్య ఒప్పందం కోసం తమ ప్రభుత్వం భారతదేశంతో చర్చలు కొనసాగిస్తోందని తెలిపారు. చైనాకు భారతదేశాన్ని కోల్పోయానని కామెంట్ చేసిన కొన్ని రోజులకే భారత్ తో ట్రేడ్ డీల్ కోసం చూస్తున్నట్లు ట్రంప్ ప్రకటన చేశారు. భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ సోషల్ లో ఒక పోస్ట్ చేశారు. “చాలా మంచి స్నేహితుడు అయిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో త్వరలో మాట్లాడటానికి ఎదురు చూస్తున్నాను. ఈ చర్చలు రెండు దేశాలు కోరుకున్న ఫలితాన్ని ఇస్తాయనే నమ్మకం ఉందన్నారు. “భారతదేశం, అమెరికా దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను పరిష్కరించడానికి చర్చలు కొనసాగుతాయని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నాను. మన రెండు గొప్ప దేశాలకు విజయవంతమైన ముగింపు లభిస్తుంది” అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జి జిన్ పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ లు చైనాలోని టియాంజిన్ లోని %హజూ% సమ్మిట్ లో ఇటీవల సమావేశం అయ్యారు. భారతదేశం, రష్యా దేశాలను చైనాకు కోల్పోతున్నామని ట్రంప్ ఆ సమయంలో అన్నారు. చైనాలో జరిగిన సమ్మిట్ లో ముగ్గురు నేతలు కలిసి దిగిన ఫోటోను కూడా ట్రంప్ షేర్ చేశారు.అయితే, ట్రంప్ వ్యాఖ్యలను ప్రధాని మోదీ, భారత ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. ఇదే సమయంలో జీఎస్టీ స్లాబ్స్ సైతం తగ్గిస్తున్నట్లు ప్రకటించడం అమెరికా బిగ్ షాకిచ్చినట్లు అయింది. దాంతో ట్రంప్ తన వైఖరిని మార్చుకున్నారు. ప్రధాని మోదీని “గొప్ప ప్రధాన మంత్రి” అని సంబోధించారు. తాము ఎల్లప్పుడూ స్నేహితులుగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ ట్రంప్ మనోభావాలను గౌరవిస్తున్నాం. ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. గత వారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికా వస్తువులపై సున్నా శాతం సుంకాలు తగ్గించడానికి భారతదేశం ప్రతిపాదించిందని అన్నారు. అయితే, ఈ ప్రతిపాదన ఆలస్యమైందని, ఈ చర్యను చాలా సంవత్సరాల క్రితమే తీసుకోవాల్సిందన్నారు. భారతదేశ వాణిజ్య విధానాలను, రష్యాతో ఇంధన సంబంధాలను ట్రంప్ పలుమార్లు విమర్శించారు.నెలల తరబడి భారత్ మీద విషం చిమ్ముతున్న అమెరికా అధ్యక్షుడు భారత్ తో చర్చలకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. భారత్, అమెరికా ప్రతినిధులు చర్చించి వాణిజ్య ఒప్పందం చేసుకుంటారని శుభవార్త చెప్పారు. అయితే రష్యా నుంచి ముడి చమురును భారత్ కొనసాగించడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదు. అందుకే 25 శాతం అదనపు సుంకాలు భారత్ మీద విధించడం తెలిసిందే. భారత ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ ఇటీవల మాట్లాడుతూ.. ఈ సుంకాలు ఈ ఏడాది భారతదేశ జిడిపిలో 0.5 శాతం తగ్గించవచ్చని అన్నారు. యుఎస్ సెన్సెస్ బ్యూరో డేటా ప్రకారం, 2024 లో అమెరికా-భారత్ మధ్య వాణిజ్యం విలువ 129 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో వాషింగ్టన్ 45.8 బిలియన్ డాలర్ల లోటును నమోదు చేసింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధిస్తానని ఏప్రిల్ నెలలో ప్రకటించారు. మొదట టారిఫ్ ప్రకటించి తరువాత దాని మీద వెనక్కి తగ్గాడు. మూడు నెలలు విరామం ఇస్తున్నానని, అమెరికాతో ట్రేడ్ డీల్ చేసుకోవాలని పలు దేశాలకు సూచించారు. ఈ క్రమంలో ఆగస్టు 1 నుంచి భారత్ మీద పలు రంగాలపై 25 శాతం సుంకాలు విధించారు ట్రంప్. రష్యాతో ముడి చమురు కొనుగోలు ఆపని కారణంగా అదనంగా ఆగస్టు 27 నుంచి 25 శాతం టారిఫ్ విధించడంతో భారత్ మీద మొత్తం టారిఫ్ 50 శాతానికి చేరడంతో పలు రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# మొన్న లంక.. నిన్న బంగ్లా.. ఇవాళ నేపాల్!

మొన్న శ్రీలంక, నిన్న బంగ్లాదేశ్, నేడు నేపాల్ ఇలా భారత సరిహద్దులలో ఉండే పొరుగు దేశాలలో ప్రభుత్వాల మీద అక్కడి నాయకుల మీద ప్రజా పోరాటాలు రచ్చకెక్కుతున్నాయి.తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ ప్రజా పోరాటాలతో అక్కడి దేశాధిపతులు రహస్యంగా దేశ సరిద్దులు దాటి పొరుగు దేశాలలో తలదాచుకునే పరిస్థితులకు వస్తున్నారు. దీనంతటి వెనుక దాగున్న కారణాల పై నేడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది.ముందుగా శ్రీలంక విషయానికొస్తే అక్కడ ఆహార ధరలు ఆకాశాన్ని తాకడం, ఇంధన సంక్షోభం, డాలర్ కొరత రావడంతో దేశం ఆర్థిక సంక్షోభంలోకి వెళ్ళిపోయింది. అయితే పెరిగిన ధరలను నియంత్రించడంలో విఫలమైన శ్రీలంక ప్రభుత్వం ప్రజలలో పెరిగిపోయిన వ్యతిరేకతను కూడా అదుపు చేయడంలో చేతులెత్తేసింది.అవినీతి, కుటుంబ రాజకీయాలంటూ రాజపక్సే పాలన పై శ్రీలంక ప్రజలలో పెరిగిన వ్యతిరేకత నిరశన గా మారి శ్రీలంక ప్రభుత్వాధిపతుల ఆస్తుల ధ్వంశం వరకు వెళ్ళింది, చివరికి ఆ ప్రజా నిరసనలే హింసగా రూపాంతరం చెంది శ్రీలంక చరిత్రలో ఒక చీకటి అధ్యాయాన్ని రచించింది.ఇక ఆ తరువాత ఈ సంక్షోభంలోకి బంగ్లా ప్రభుత్వం అడుగు పెట్టింది. బంగ్లా విషయానికొస్తే.., ద్రవ్యోల్బణం, పెరిగిపోయిన నిరుద్యోగ సమస్య, దానితో దేశంలో పెరిగిన పేదరికం కలిపి బంగ్లా ప్రజలు పోరాటం బాట పట్టారు.బంగ్లాదేశ్ లోని షేక్ హసీనా ప్రభుత్వం పై అవినీతి ఆరోపణలు ఎక్కువడంతో పాటుగా మీడియా పై నియంత్రణ , ప్రతిపక్ష పార్టీల అణిచివేత తో హసీనా నియంతృత్వ ధోరణి పై బంగ్లా వ్యాప్తంగా నిరశన కార్యక్రమాలు ఉగ్రరూపం దాల్చాయి. దీనితో హసీనా దొంగ చాటుగా బంగ్లా దేశ సరిహద్దులు దాటాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.ఇక చివరిగా తాజాగా ఈ ప్రజా పోరాటాలతో భగ్గుమన్న నేపాల్ వివాదానికొస్తే, ఇక్కడి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, వారి స్వేచ్ఛ పై ప్రభుత్వం విధిస్తున్న నియంత్రణ కలిపి నేపాల్ పార్లమెంట్ తగలబడే వరకు వెళ్ళింది, అలాగే అక్కడి మంత్రుల పై నిరసన కారులు నడి రోడ్ల మీద దాడుల చేసే వరకు పరిస్థితి దిగజారింది.రాజీనామాలు చేసి పారిపోతున్నప్రధానుల జాబితాలో తాజాగా నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి చేరారు. సోషల్‌మీడియాను బ్యాన్ చేయడంతో రగిలిపోయిన యువత ఉద్యమం చేపట్టారు. దీనికి అవినీతి, నిరుద్యోగం కారణాలు కూడా కలిసి మొత్తంగా యువత సహనం కోల్పోయేలా చేశాయి. దాంతో నేపాల్ అట్టుడికిపోయింది. పార్లమెంట్ ముట్టడికి ప్రయత్నించడంతో ఆర్మీ కాల్పులు జరిపింది. ఇరవై మంది వరకూ చనిపోవడంతో పరిస్థితి పూర్తిగా కట్టు తప్పింది.మంగళవారం ఉదయమే సోషల్ మీడియా బ్యాన్ ను ఎత్తివేస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. కానీ యువత తగ్గలేదు. యువత ఆగ్రహం చూసి నేపాల్ ప్రభుత్వంలోని మంత్రులంతా రాజీనామాల బాట పట్టారు. ప్రధానులు, మాజీ ప్రధానుల ఇళ్ల మీదకు యువత వెళ్లారు. ఇష్టం వచ్చినట్లుగా దాడులు చేశారు. దాంతో ప్రధాని కేపీ శర్మ ఓలీతోనూ ఆర్మీ రాజీనామా చేయించింది. ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. తనను సురక్షితంగా దేశం బయటకు పంపాలని ఓలీ ఆర్మీని వేడుకున్నారు. ప్రస్తుతానికి ఆయనను రహస్య ప్రాంతానికి తరలించారు.ఇలా ప్రధాని రాజీనామా చేసి పారిపోయే పరిస్థితి వచ్చిన భారత్ పొరుగున ఉన్న మూడో దేశం నేపాల్. నేపాల్ దేశంలో పరిస్థితులు దారుణంగా మారిపోతున్నాయి. సామాజిక మాధ్యమాల మీద నిషేధ విధించారు అనే కారణంతో అక్కడ యువత వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. దారుణాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. ప్రైవేటు ఆస్తులను కూడా వదిలిపెట్టడం లేదు. దేశంలో అన్ని ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు చాలావరకు గృహాలకే పరిమితమవుతున్నారు. ఏకంగా పార్లమెంట్ భవనానికి నిప్పు పెట్టారు అంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పైగా ఆందోళనకారుల వల్ల అక్కడ పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతోంది. ఇప్పటికే అక్కడి ప్రధాని తన పదవికి రాజీనామా చేశారు. మంత్రులు కూడా రాజీనామా చేసి అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారు.గొడవలతో అట్టుడుకుతున్న నేపాల్ లో ప్రజాప్రతినిధులను, మాజీ మంత్రులను ఆందోళనకారులు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఆంక్షలను లెక్క చేయడం లేదు. కర్ఫ్యూను పట్టించుకోవడం లేదు. భద్రతా బలగాలను లెక్కచేయడం లేదు. ఆస్తుల విధ్వంసంలో కూడా వెనకడుగు వేయడం లేదు. నేపాల్ రాజధానిలో మాజీ ప్రధానమంత్రి ఖానాల్ నివాసానికి ఆందోళనకారులు నిప్పంటించారు. ఈ ప్రమాదంలో ఆమె సతీమణి తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. మంటల వల్ల చనిపోయినట్టు సమాచారం. ఈ ఘటన కంటే ముందు నేపాల్ ప్రధానమంత్రి వ్యక్తిగత నివాసం పై కూడా ఆందోళనకారులు దాడులు చేశారు. దీంతో అక్కడ రాజకీయంగా సంక్షోభం ఏర్పడింది.సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించడంతోనే దేశంలో ఆందోళనలు ప్రారంభమయ్యాయని.. నిరసనలు వ్యక్తమవుతున్నాయని.. అవి కాస్త హింసాత్మకంగా మారాయని అక్కడి మీడియాలో వార్తలు వస్తున్నాయి. రాజకీయంగా వస్తున్న వారసత్వం పై కూడా నిరసనలు వ్యక్తమవుతున్నట్టు తెలుస్తోంది. అంతర్జాతీయ మీడియా నేపాల్ దేశంలో మొదలైన అల్లర్లను నెపోకిడ్ మూమెంట్ గా అభివర్ణిస్తోంది. ఏకంగా పార్లమెంట్లోకి నిరసనకారులు దూసుకువెళ్లారు అంటే.. అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అంతర్జాతీయ మీడియా తన కథలను చెబుతోంది. నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర, మాజీ అధ్యక్షుడు పుష్పకమల్, మంత్రి పృధ్వి, హోం శాఖ మాజీ మంత్రి రమేష్ వంటి వారి ఆస్తుల మీద నిరసనకారులు దాడులు చేశారు. ఇక ఆర్థిక శాఖ మంత్రి ప్రసాద్ ను వీధుల వెంట పరుగులు పెట్టించి దాడి చేశారు. మాజీ ప్రధానమంత్రి బహదూర్, ఆయన సతీమణి దేవు బాలపై దాడి చేసి గాయపరిచినట్టు నేపాల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.గతంలో శ్రీలంకలో అలాగే పారిపోయారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితులు సర్దుకున్నాయి. తర్వాత బంగ్లాదేశ్ ప్రధాని కూడా పారిపోవాల్సి వచ్చింది. బెంగాల్ లో ఇంకా పరిస్థితులు సద్దుమణగలేదు. ఇప్పుడు.. నేపాల్ లో అలాంటి పరిస్థితి వస్తోంది. పాలకులు ప్రజల ఆకాంక్షలను అందుకోకపోతే.. వారిపై పెత్తనం చేయాలనుకుంటే.. ఎప్పుడో ఓ సారి ఆ అసహనం కట్టు తెగే ప్రమాదం ఉందని ఈ దేశాల యువత నిరూపిస్తున్నారు..ఈ మూడు దేశాల విషయంలోనూ కామన్ గా కనిపించే అంశాలు ముఖ్యంగా దేశంలో ఆర్థిక సంక్షోభం పెరిగిపోవడం, ప్రజా స్వామ్య హక్కుల ఉల్లంఘన జరగడం, ప్రభుత్వాధిపతుల అవినీతి హద్దులు దాటటం, ప్రజా హక్కుల పై అధికారం అనే నియంతృత్వం పెరిగిపోవడం,దేశంలో నిరుద్యోగం, పేదరికం నాట్యం చేయడం, నిత్యావసర ధరలను అదుపులోకి తేలేకపోవడం, ప్రజల సమస్య పరిష్కారం పక్కన పెట్టి వారి విలాస జీవితాలకు ప్రాధాన్యం ఇవ్వడం తో ఆయా దేశాల ప్రజలలో మొదలైన తిరుగుబాటు దేశాధిపతులను సైతం దేశం విడిచి పారిపోయేలా చేస్తున్నాయి.ఇప్పటికైనా శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ ప్రభుత్వాల పాలన ఇతర దేశాల నియంతృత్వ ధోరణికి ఒక చెంపపెట్టు వంటిదని గ్రహించాలి. ప్రజలు ఎదురు తిరిగితే ఎంతటి కొమ్ములు తిరిగిన నేతలైన, అగ్రరాజ్య అధిపతులైన ప్రజా పోరాటాలకు తలవంచక తప్పదు, ఆ నిరశనకారుల ఉగ్ర రూపానికి తల దాచుకోక తప్పదు

## కంటిలో నలుసులా రాజగోపాలరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 10, తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంపై కొంత కాలంగాధిక్కార స్వరం వినిపిస్తున్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తనకు మంత్రి పదవి విషయంలో దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడంలేదన్న అభిప్రాయంతో ఉన్నారట ఈ హస్తం సీనియర్ నేత. దాంతో స్వరం పెంచుతున్నట్టు తెలుస్తోంది. ఆలస్యం అయినా ఫర్వాలేదు మంత్రి పదవి వస్తుందివేచి చూసే ఓపిక నాకుందని ఓవైపు అంటూనే సమయం, సందర్భం వచ్చినప్పుడు ఏ మాత్రం వదలకుండా రాష్ట్ర నాయకత్వంపై తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూనే ఉన్నారాయన. ఈ క్రమంలోనే. తాజాగా రీజినల్ రింగ్ రోడ్డు భూ బాధితులతో సమావేశమైన రాజగోపాల్ రెడ్డి%ొ% ఆ సమావేశంలో చేసిన కామెంట్స్ కాకరేపుతున్నాయి. తన ధిక్కారాన్ని మరో రూపంలోకి మార్చి పోరుబాట ఎంచుకోవడం చర్చనీయాంశం అవుతోంది. అధికార పార్టీలో ఉండి కూడాప్రభుత్వం మీద పోరాటం కోసం రూట్ మార్చి టాప్ గేర్ వేశారా అనే చర్చ జరుగుతోంది కాంగ్రెస్ పార్టీలో. త్రిబుల్ ఆర్ దక్షిణ భాగం భూ భాదితుల కోసం ఎంతటి త్యాగానికైనా వెనకాడబోనంటూ గతంలో తన రాజీనామా ఎపిసోడ్‌ని గుర్తు చేస్తున్నారాయన. వ్యక్తిగతంగా నాకు అన్యాయం జరిగినా ఫర్వాలేదుగానీ మునుగోడు నియోజకవర్గ ప్రజలకు జరిగితే మాత్రం ఊరుకోను, ఎంతటి త్యాగానికైనా వెనుకాడబోను, రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే.తన నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరిగే తాజా అలైన్‌మెంట్‌ను మునుగోడు ఎమ్మెల్యేగా ఎట్టి పరిస్థితుల్లో తాను ఒప్పుకునేది లేదని తేల్చిచెప్తున్నారు రాజగోపాల్‌రెడ్డి. అసలు మొత్తం దక్షిణభాగం అలైన్ మెంట్‌ని మార్చాల్సిందేనన్నది ఆయన లేటెస్ట్ డిమాండ్. అసలు ఎవరిని అడిగి దాన్ని ఆమోదించారని ప్రశ్నిస్తున్నారాయన. స్థానిక రైతుల అభిప్రాయం తీసుకోలేదని, కనీసం దక్షిణ భాగం ఎమ్మెల్యేలతోనైనా ప్రభుత్వ పెద్దలు మాట్లాడారా అంటూ ఘాటుగా రియాక్ట్ అవుతున్నారు రాజగోపాల్‌రెడ్డి. వ్యవస్థను స్తంభింపజేస్తేనే అలైన్ మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దిగి వస్తుందని, రైతులకు న్యాయం జరుగుతుందని అనడం ద్వారా తన రూట్ ఏంటో చెప్పకనే చెబుతున్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఆయన వ్యాఖ్యలు భూ బాధితుల్లో ఉత్సాహం నింపుతుండగాహస్తం పార్టీలో మాత్రం కొత్త పంచాయితీకి తెర లేస్తోందన్న అభిప్రాయం బలపడుతోంది. అధికార పార్టీలో ఉండికూడా రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన అలైన్‌మెంట్‌కు వ్యతిరేకంగా, భూ బాధితులకు మద్దతుగా రాజగోపాల్ రెడ్డి అండగా నిలబడటం ఒక ఎత్తైతే ఆయన తీసుకున్న స్టాండ్ ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కొత్త తలనొప్పులు తెచ్చిపెట్టడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది రాజకీయవర్గాల్లో.ఇది ఒక్క మునుగోడు నియోజకవర్గంతోనే ఆగిపోదని అంటున్నారు అనేక చోట్ల అలైన్ మెంట్ లు మార్చాలని, పరిహారం పెంచాలనే డిమాండ్స్ ఉన్న క్రమంలో తాజాగా రాజగోపాల్ రెడ్డి దూకుడు ఇటు సొంత పార్టీకి ఇరకాటం కావడంతో పాటు అటు ప్రతిపక్షానికి అస్త్రం అవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది కాంగ్రెస్ వర్గాల్లో. పైగా%ొ% త్రిబులార్ భూ బాధితుల ప్రభుత్వాన్ని స్తంభింపచేయడానికి సిద్ధంగా ఉండాలి, ఎప్పుడు పిలుపునిచ్చినా వేల సంఖ్యలో తరలిరావాలంటూ ఆయన చేసిన కామెంట్స్ మరింత కాకరేపుతున్నాయి. భూ బాధితులతో రాజగోపాల్ రెడ్డి వరసగా మీటింగ్స్ పెడుతుండటంతో రాజు కంటే మొండోడు బలవంతుడన్న సామెతను గుర్తు చేసుకుంటున్నారు

జిల్లా వాసులు. ఈ పరిస్థితుల్లో మునుగోడు ఎమ్మెల్యేని కాంగ్రెస్ పెద్దలు ఎలా డీల్ చేస్తారోనన్నది ఆసక్తికరంగా మారింది.

## రోల్ మోడల్ గా రేవంత్

## ఇంటి గోడను కూల్చేయమని ఆదేశం

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 10, కొన్ని విషయాలలో రేవంత్ తీరు అందరికీ నచ్చకపోవచ్చు. ముఖ్యంగా కేసీఆర్ మీద మాట్లాడే మాటలు.. చేసే విమర్శలు ఇతరులకు ఇబ్బందికరంగా ఉండవచ్చు. కొన్ని విషయాలలో మాత్రం అతడు చేసే పనులు గొప్పగా ఉంటున్నాయి. అలాంటివి ప్రజాస్వామ్యం మీద కొంతలో కొంత నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. వాస్తవానికి ఒక నాయకుడిని బలంగా నిలబెట్టేవి.. జనాలలో బలంగా ప్రొజెక్ట్ చేసేవి ఇవే. కొన్ని మీడియా సంస్థలు ఇలాంటి వాటిని పట్టించుకోకపోయినప్పటికీ.. అప్పుడప్పుడు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇలాంటి విషయాలను బయటపెడుతోంది. సరిగ్గా కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం బయటపెట్టిన వీడియో ద్వారా ఇది వెలుగులోకి వచ్చింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కొండారెడ్డిపల్లి. ప్రస్తుతం ఆ గ్రామంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. రోడ్డు విస్తరణకు ముఖ్యమంత్రి ఇంటి చుట్టూ ఉన్న రక్షణ గోడ ప్రధాన అడ్డంకిగా మారింది. వాస్తవానికి ముఖ్యమంత్రి ఆ గోడను తొలగించడానికి ఒప్పుకోరని.. పనులు ఆగిపోతాయని ఓ పార్టీ అనుకూల మీడియా తెగ ప్రచారం చేసింది. కానీ ఆ ప్రచారానికి భిన్నంగా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు.. తన ఇంటి రక్షణ కూడా తొలగించడానికి ఆయన అనుమతి ఇచ్చారు. తద్వారా రోడ్డు పనులు ఆగిపోకుండా చూశారు.. దీంతో ముఖ్యమంత్రి ఇంటి చుట్టూ ఉన్న రక్షణ కూడాను తొలగించారు. దీంతో పనులు జరిగిపోతున్నాయి. రోడ్డు విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రజల ఇబ్బందులు కూడా తీరబోతున్నాయి.కౌన్సిలర్ అయితేనే రకరకాలుగా హంగామా చేసే రోజులు ఇవి . తమ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా ప్రవర్తించే దినాలు కూడా ఇవే. అయినప్పటికీ ముఖ్యమంత్రి తన హోదాను ఇక్కడ ఉపయోగించలేదు. పైగా ఒక సామాన్య మనిషిలాగా రోడ్డు విస్తరణకు ఒప్పుకున్నారు. తన ఇంటి స్థలం పోతున్నప్పటికీ ఏమాత్రం వెనకడుగు వేయలేదు. అధికారులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి పనులు జరిగేలా చేశారు. పనులకు సహకరించిన ముఖ్యమంత్రి కి కొండారెడ్డిపల్లి ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు.” మా బాధను ముఖ్యమంత్రి అర్థం చేసుకున్నారు. అందువల్లే ఆయన ఇంటి స్థలం పోతున్నప్పటికీ పట్టించుకోలేదు. పైగా మా ప్రయోజనాల కోసం ఆయన త్యాగం చేశారు. ఆయన చూపించిన తెగువ ఎప్పటికీ మర్చిపోలేమని” కొండారెడ్డిపల్లి ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అధికారులు సీఎం ఇంటి కాంపౌండ్‌ను కూల్చారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన

## కార్పొరేటర్ చామకూర వెంకట్ నారాయణ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 10 ప్రజాబలం** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 19వ డివిజన్ లోని ఏకలవ్య నగర్ నందు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వార్డు ఆఫీసర్ అనురాధ మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కంపసాటి వెంకన్న కన్నెబోయిన ముత్తయ్య రంగయ్య సహదేవ్ అజయ్ గణేష్ లక్కీ తిరుపతిరావు మరియు తదితరులు పాల్గొన్నారు

## హరీష్ కు రాజకీయ మైలేజ్



మెదక్, సెప్టెంబర్ 10, పద్దవాడు ఎప్పుడూ చెడ్డవాడు కాదు.. పండ్లు ఉన్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయి.. ఆ విషయం మరోసారి నిరూపితమైంది. బీఆర్ఎస్ కు నడిపించేది కేసీఆర్.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తండ్రిని, సోదరుడిని ఏమీ అనలేక మధ్యలో ఏ సంబంధం లేని హరీష్, సంతోష్ లను తన రాజకీయ చట్రంలో బంధించి బలి చేయాలనుకుంది కల్వకుంట్ల కవిత.. కానీ నీళ్లు ఏవో, పాలు ఏవో జనాలకు తెలుసు. అందుకే ఇప్పుడు జనాల్లో , సోషల్ మీడియాలో కవిత పలుచన అయిపోయింది.. హరీష్ రావుపై సానుభూతి పొంగిపొర్లుతోంది.బీఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలు ఇప్పుడు కొత్త దిశలోకి మళ్లుతున్నాయి. ముఖ్యంగా కల్వకుంట్ల కవితపై సస్పెన్షన్ తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఊహించని మలుపు తిప్పాయి. హరీష్ రావుపై ఆమె చేసిన ఆరోపణలు బూమరాంగ్ అయి, ఆయనకే అనుకూలంగా మారిన తీరు గమనించదగ్గది.హరీష్ రావు రాష్ట్రంలోనే కాకుండా, తన నియోజకవర్గంలోనూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే ‘ట్రబుల్ షూటర్’గా స్థిరమైన ఇమేజ్ సంపాదించుకున్నారు. పంట నష్టాలు, ఉద్యోగ సమస్యలు, ఆరోగ్య సమస్యలు ఏవైనా ఆయన ముందుండి పరిష్కరించే తీరు ప్రజల విశ్వాసాన్ని బలపరిచింది. అలాంటి నాయకుడిపై ఆరోపణలు వచ్చినా ప్రజలు వాటిని నమ్మలేకపోయారు. ఈ నమ్మకం ఇప్పుడు హరీష్‌కు అతి పెద్ద బలంగా మారింది.కవిత చేసిన ఆరోపణలు కొత్తవి కావు. ఇంతకుముందు కూడా ఇలాంటివే వినిపించాయి. అందువల్ల ప్రజల దృష్టిలో ఇవి కొత్త వెలుగులు చూపించలేదు. అసలైన ప్రజా సమస్యలతో సంబంధం లేకుండా వ్యక్తిగత కక్షతో చేసిన వ్యాఖ్యలుగా ప్రజలు భావించడం వల్ల, అవి ప్రభావం చూపలేదు.ప్రజలు హరీష్ రావుకు సానుభూతి చూపడం వలన కవితకే నష్టం కలిగింది. “హరీష్ రావును ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?” అనే ప్రశ్న ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. ఫలితంగా కవితపై నమ్మకం తగ్గిపోగా, ఆమె రాజకీయంగా రక్షణాత్మక స్థితిలోకి వెళ్లిపోయారు.కవిత వ్యాఖ్యల తర్వాత హరీష్ రావు మరింత ప్రజా మద్దతు పొందారు. ఆయన పట్ల ఇప్పటికే ఉన్న సానుకూల దృక్పథం మరింత బలపడింది. రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నట్టుగా, ఈ సానుభూతి భవిష్యత్తులో ఆయనకు మరింత రాజకీయ బలం చేకూర్చే అవకాశం ఉంది.కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రతికూల ఫలితాన్నే ఇచ్చాయి. హరీష్ రావు ఇమేజ్ దెబ్బతినకపోగా, ఆయనకు ప్రజల్లో మరింత ఆదరణ, సానుభూతి పెరిగింది. ఈ పరిణామం బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలను స్పష్టంగా బయటపెట్టడమే కాకుండా, భవిష్యత్తు రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## హరీష్ పొలిటికల్ శిఖరం

మెదక్, సెప్టెంబర్ 10, హైదరాబాదులో, హైదరాబాద్ తర్వాత అంతటి పేరు ఉన్న వరంగల్లో టిమ్స్ లు కనిపిస్తున్నాయి. అవి కేవలం భవనాలు మాత్రమే కాదు.. సమస్త తెలంగాణ ఆరోగ్యానికి సంజీవనిలు. కార్పొరేట్ వైద్యం అనేది తెలియని పేదలకు మెండైన భరోసా ఇచ్చే ఆరోగ్య ఆలయాలు. వాస్తవానికి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ఉంటే.. అవి ఇప్పటికే ప్రారంభమయ్యేవి.. తెలంగాణ ప్రజలకు ఆరోగ్య భరోసాను కల్పించేవి. ప్రభుత్వం మారింది. నాటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఎంతో గొప్ప ఆశయంతో సంకల్పించిన టిమ్స్ లు ఎక్కడికి అక్కడే ఆగిపోయాయి. హరీష్ రావు సిద్దిపేట రూపురేఖలు మార్చారు. అలాగే ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణకు సరికొత్త దశ దిశ చూపించారు. ఆరోగ్యశాఖను తీసుకున్న తర్వాత అందులో సమూల మార్పులు తీసుకొచ్చారు. ప్రతి జిల్లాలోని ప్రధాన ఆసుపత్రికి సిటీ స్కాన్ వంటి యంత్రాలను సమకూర్చారు. అప్పట్లో సిటి స్కాన్ కోసం వెళ్లాలంటే ఎంజీఎం లేదా హైదరాబాద్ మాత్రమే దిక్కు. ఎక్కడో మారుమూల ఖమ్మం జిల్లాలో కూడా సిటీ స్కాన్ యంత్రాలను అదికూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయించిన ఘనత ముమ్మాటికి హరీష్ రావుది. టీ డయాగ్నస్టిక్స్ ఏర్పాటు హరీష్ రావు మానస పుత్రిక లాంటిది. దానిద్వారా మధుమేహం నుంచి మొదలు పెడితే థైరాయిడ్ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కార్పొరేట్ కంటే ఎక్కువ ఖచ్చితత్వంతో ఫలితాలు చెబుతున్నారు. తద్వారా రోగులకు సత్వరంగా చికిత్స అంది.. మందులు కూడా లభిస్తున్నాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం హరీష్ రావు మీద కక్షతో టీ డయాగ్నస్టిక్స్ సేవలలో కూడా నిర్లక్ష్యం వహిస్తోంది. ఇటీవల వరంగల్లోని ఎంజీఎం ఆస్పత్రిలో సిటీ స్కాన్ యంత్రం పనిచేయలేదు. కనీసం దానికి మరమ్మతులు చేయించాలని కూడా ఈ ప్రభుత్వానికి లేకపోవడం అత్యంత దారుణమని రోగులు వాపోతున్నారుహరీష్ రావు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎల్ వో సీ లు విపరీతంగా ఇచ్చేవారు. ప్రభుత్వం మీద భారం పడుతున్నప్పటికీ ఏ ఒక్క ప్రాణం కూడా పోకూడదని తన కార్యాలయంలో ప్రత్యేకంగా సిబ్బందిని దీని కోసమే ఏర్పాటు చేసుకున్నారు. అప్పట్లో నిమ్స్ ఆస్పత్రిలో తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి పేషంట్లకు పడకలు దొరికేవి. అర్ధరాత్రి ఏ సమయానికి ఫోన్ చేసినా సరే ఆయన సిబ్బంది అందుబాటులో ఉండేవాళ్లు. దగ్గరుండి బెడ్లు ఏర్పాటు చేయించి.. సత్వర చికిత్స అందించేవారు. ముఖ్యంగా కాలేయం ఇతర సంబంధ వ్యాధులతో బాధపడే వారి కోసం నిమ్స్ ఆస్పత్రిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారంటే అది ముమ్మాటికి హరీష్ రావు చొరవనే. ఇక సీఎంఆర్ఎఫ్ విషయంలో అయితే హరీష్ రావు చరిత్ర సృష్టించారు అని చెప్పుకోవాలి. తన సిద్దిపేట నియోజకవర్గ మాత్రమే కాకుండా తెలంగాణలో అన్ని ప్రాంతాల వారికి కొన్ని సందర్భాల్లో తన పరిధి దాటి మరి సహాయం చేసేవారు. అందువల్లే ఆయనను దేవుడు అని కొనియాడుతుంటారు.. ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని చిన్న కోరుకొండిలో స్వామి అనే వ్యక్తి కాలేయ సంబంధ వ్యాధితో మంచానపడ్డాడు. ఆర్థికంగా కుటుంబం కూడా చితికిపోయింది. ఏం చేయాలో తెలియదు.. ఈ క్రమంలో తనకు తెలిసిన వారి ద్వారా ఆయన కార్యాలయాన్ని సంప్రదించారు. హరీష్ రావు వ్యక్తిగత కార్యదర్శి బీసగోని సిద్ధార్థ ఆ పేషంట్ వివరాలు తెలుసుకున్నారు. వెంటనే నిమ్స్ లోకి పంపించారు. దాదాపు అక్కడ 20 రోజుల పాటు అతడు చికిత్స పొందాడు. ఆ తర్వాత కోలుకున్నాడు. ఇప్పుడు స్వామి తన పనులు తాను చేసుకుంటున్నాడు. అంతేకాదు కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటున్నాడు. ఇలాంటివి చెప్పుకుంటూ పోతే ఆరోగ్య శాఖ మాజీ మంత్రి ఘనతలు కోకొల్లలు.రాజకీయ స్వార్థం కోసం.. ఇంకా ఇతర లక్ష్యాల కోసం కొంతమంది హరీష్ రావును విమర్శిస్తూ ఉండవచ్చు. పైశాచిక ఆనందం పొందుతూ ఉండవచ్చు. కానీ పార్టీతో సంబంధం లేకుండా.. వ్యక్తులతో సంబంధం లేకుండా హరీష్ రావును అభిమానిస్తారు. తెలంగాణలో ఏ ప్రాంతానికి వెళ్లిన సిద్దిపేట ప్రజల మాదిరిగానే ఆయనను ఆదరిస్తారు. ఒక నాయకుడు ఈ స్థాయికి వచ్చాడు అంటే కచ్చితంగా అతడు చేసిన మంచి పనులే దీనికి కారణం. ఇలాంటి పనులు హరీష్ రావు చాలా చేశారు. హార్డ్ వర్కింగ్ మినిస్టర్ గా పేరుపొందారు.. ఈ సువిశాల తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది మంత్రులయ్యారు. ఎంతోమంది ఎమ్మెల్యేలు కూడా అయ్యారు. కానీ కొందరు మాత్రమే వాటికి వన్నె తీసుకొచ్చారు. అలాంటివారిలో హరీష్ రావు అగ్రస్థానంలో ఉంటారు. హరీష్ రావు ఒక వ్యక్తిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి.. ఒక వ్యవస్థగా తన పరిణామాన్ని అభివృద్ధి చేసుకున్నారు.

# మళ్లా ప్రారంభమైన ఎస్ ఎల్ బీసీ పనులు

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 10, ఎస్ఎల్‌బీసీ పనుల పునరుద్ధరణ వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అదేశించారు. ఇకనుంచి ఒక్కరోజు కూడా ఆలస్యం కాకుండా పనులు జరగాలని చెప్పారు. 2027 డిసెంబరు 9 లోగా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి%ొ% తెలంగాణ ప్రజలకు అంకితమివ్వాలని గడువు నిర్దేశించారు. గడువు లోగా పనులు పూర్తి చేసేందుకు ప్రతి మూడు నెలల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్ట్ ఫ్లోరోసిస్ పీడిత నల్గొండ జిల్లాకే కాకుండా తెలంగాణకు అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రపంచస్థాయి అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా పక్కద్బందీగా పటిష్టవంతమైన రక్షణ చర్యలతో ముందుకు సాగాలని చెప్పారు.ఎస్ఎల్బీసీ పనుల పునరుద్ధరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డ, నీటి పారుదల శాఖ సలహాదారులు ఆదిత్యనాథ్ దాస్, లెఫ్ట్ నెంట్ జనరల్ హర్పాల్ సింగ్ తో పాటు ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సొరంగం పనుల్లో అనుభవం కలిగిన ఆర్మీ అధికారుల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. సర్వేతో పాటు పనులు పూర్తి అయ్యేంత వరకు ఆయా రంగాల్లో నిష్ణాతులైన అన్ని ఏజెన్సీల సలహాలు, వారి భాగస్వామ్యంతో యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగించాలని అదేశించారు.భవిష్యత్ లో దేశ విదేశాల్లో చేపట్టే టన్నెల్ ప్రాజెక్ట్ లకు ఆదర్శంగా ఉండేలా ఎస్ఎల్‌బీసీ నిర్మాణం ఒక కేస్ స్టడీగా నిలవాలని ఆకాంక్షించారు. అటవీ శాఖ, ఇంధన శాఖ ఇరిగేషన్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ఈ నెల 15 వ తేదీలోగా కేబినేట్ సమావేశమై ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ పనులకు అవసరమైన అన్ని అనుమతులు, నిర్ణయాలు తీసుకోవాలని నిర్ధేశించారు.టన్నెల్ ప్రాజెక్టుకు సంబంధించి ఉన్న సమస్యను ఒక్క సమావేశంలోనే పరిష్కారం రావాలన్నారు. అటవీ, విద్యుత్ సరఫరా, సొరంగం తవ్వకంలో సింగరేణి నుంచి నిపుణుల సేవల వంటి అన్ని అంశాలు కొలిక్కి రావాలని చెప్పారు. గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉన్న ఈ టన్నెల్ ప్రాజెక్టు ఎన్నో ఏళ్లుగా తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.సొరంగం పనులను వేగంగా పూర్తి చేసేందుకు కాంట్రాక్టు సంస్థ జేపి అసోసియేట్స్ అన్ని పరికరాలను సిద్ధం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఇక నుంచి ఒక్క రోజు కూడా పనులు ఆలస్యం చేసినా ఒప్పుకునేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పనులు ఆగకుండా ఇన్‌లెట్, అవుట్‌లెట్ రెండు వైపుల నుంచి పనులు చేపట్టాలని సూచించారు.ఎస్-ఎల్‌బీసీ పనులకు గ్రీన్ ఛానల్లో నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. మొత్తం 44 కిలోమీటర్ల సొరంగ మార్గానికి గాను ఇప్పటికే 35 కి.మీ సొరంగం తవ్వడం పూర్తయిందని%ొ% మిగిలిన 9 కి.మీ. సొరంగ మార్గం తవ్వడానికి గాను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నట్టు ఈ సందర్భంగా పరీక్షిత్ మోహ్రా వివరించారు.ప్రతి నెల 178 మీటర్ల మేరకు సొరంగం తవ్వే లక్ష్యంగా ప్రపంచంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కూడిన హెలీ-బోర్న్ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. ఎన్జీఆర్ఐ ద్వారా ఈ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో సొరంగం తవ్వకాల సమయంలో ముందుగానే ప్రమాదాలను పసిగట్టే వీలుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# దారి తప్పుతున్న టీచర్లు...

అదిలాబాద్, సెప్టెంబర్ 10, సమాజంలో ఉన్న అన్ని వృత్తుల కంటే పవిత్రమైన, గౌరవప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి. నాటి నుండి నేటి వరకు సమాజంలో గురువులకు ఎంతో గౌరవం ఉంది. తల్లిదండ్రుల తర్వాత గురువులకు అ స్థానాన్ని కల్పిస్తే... కొందరు ఉపాధ్యాయుల వెకిలి చేష్టల వల్ల ఉపాధ్యా య వృత్తికే మచ్చ తెచ్చిపెడుతూ ఆ వృత్తిని అపవిత్రం చేస్తున్నారు.విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన కొందరు పంతుళ్ళు గుడిగా భావించే బడిలోనే ప్రేమ పాఠాలు బోధిస్తు పక్కదారి పడుతున్నారు. అందరికీ ఆదర్శంగా నిలవాల్సిన గురువులే విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ కటకటాల పాల వుతున్న ఘటనలు ఇటీవల తరుచుగా వెలు గు చూడటం విద్య రంగంలో ఆందోళన కల్గిస్తున్నాయి. దీంతో సమాజంలో గురువుకు ఉన్న గౌరవం మసకబరుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉపాధ్యాయులపై పెరిగిపోతున్న ఫోక్సో కేసులతో ఉపాధ్యాయులు జైలు పాలు అవుతున్న ఘటనలు సమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నాయి. కరోనా కాలం తర్వాత విద్యారంగంలో వచ్చిన మార్పుతో పాటు ఆన్లైన్ క్లాసుల కారణంగా విద్యార్థినిలు, ఉపాధ్యాయుల మధ్య సఖ్యత పెరిగింది. సెల్‌ఫోన్‌ల వాడకంతో పాఠలను బోధించే ఉపాధ్యాయులు, సెల్ ఫోన్‌ల ద్వారా వారివారి స్వంత అభిప్రాయాలను విద్యార్థినిలతో వెలిబుచ్చుకోవడానికి సులభతరం అయింది. దీంతో ఇరువురి మధ్య చాటింగ్‌లు, ఇతరత్రా వ్యవహారాలు సైతం కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చదువును సులభతరం చేసేందుకు ఉపయోగించాల్సిన సెల్ ఫోన్ లు అటు కొందరు ఉపాధ్యాయులను ఇటు విద్యార్థినులను చెడుతోవ పట్టిస్తున్నాయి. దీం తో సభ్యసమాజం తల దించుకునే అసభ్యకర ఘటనలు వెలుగు చూస్తున్నాయి. జిల్లాలో ఇటీవల కాలంలో విద్యార్థిని ల ను వేధించుతున్న ఘటనలో ఉపాధ్యాయుల పై సైతం ఫోక్సో కేసులు నమోదు అవుతున్నాయంటే సభ్య సమాజం ఎటువైపు పోతుం దోననే భయాందోళన నెలకొంది. ఇటీవల జిల్లాలోని పలు పాఠశాలల టీచర్‌లపై నమో దు అయిన ఫోక్సో కేసులు...

-తాంసి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుపై...

-కోటపల్లి ఆశ్రమ పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడుపై....

-ఆదిలాబాద్‌లోని స్పోర్ట్ స్కూల్‌లోని బాక్సింగ్ కోచ్‌పై...

-ఇంద్రవెల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఓ టీచర్‌పై..

-మావల జడ్పీహెచ్ఎస్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుని పై...

-నేరడిగొండ పాఠశాలలో ఉపాధ్యాయుడుపై.

-ఉట్నూర్ పాఠశాలలోని ఓ ఉపాధ్యాయుడుపై ఇలా పలు పాఠశాలల్లోని టీచర్ లపై ఫోక్సో కేసులు నమోదై జైలుపాలైన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

మరోవైపు జిల్లాలో ఇటీవల ఉపాధ్యాయులపై పెరిగిపోతున్న ఫోక్సో కేసులతో ఉపాధ్యాయులకు చెడ్డ పేరు వస్తుందని పలు ఉపాధ్యాయ సంఘా ల నేతలు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే గత కొన్ని రోజుల క్రితం కలె క్టర్ రాజర్షి షా ను సైతం కలిసిన ఉపాధ్యాయ సంఘాల నేతలు ఫోక్సో కేసుల విషయంలో దృష్టి సారించాలని కోరు తూ వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయులపై తప్పుడు ఫోక్స్ కేసులు నమోదవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

# కొత్త పంచాయితీగా ఘర్ వాపస్ నినాదం

వరంగల్ సెప్టెంబర్ 10, అధికారం పోగానే పార్టీని వదిలేయడం, తిరిగి పవర్ రాగానే ఘర్ వాపసీ అనడం సమకాలీన రాజకీయాల్లో సహజమైపోయింది. అంతా మా ఇష్టం అన్నట్టుగా జంపింగ్ జపాంగ్‌లు గెంతులేస్తుంటే అటు రాజకీయ పార్టీలు కూడా రకరకాల కారణాలు, అవసరాలతో ఇలాంటి బ్యాచ్‌ని ప్రోత్సహిస్తూనే ఉన్నాయి. దీంతో ఏ పార్టీ అధికారంలో ఉంటే.. ఆ పార్టీలోకి చేరడం చాలామందికి పరిపాటిగా మారింది. రాజకీయ పార్టీలు కూడా అదే మన బలం అనుకుంటుండటంతో.. అలాంటివాళ్ళ పని తేలికవుతోంది. అదే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో కూడా రిపీట్ అవబోతోందా? పాత వాళ్ళ కోసం పీసీసీ గేట్లెత్తేసినట్టేనా అన్న చర్చ మొదలైంది. సోమవారం జరిగిన పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో దీనికి సంబంధించి నిర్ణయం తీసుకోవడంపై పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయట. పవర్ లేనప్పుడు వదిలేసి వెళ్ళిన వాళ్ళని తిరిగి పార్టీలోకి తీసుకోవాలని డిసైడై ఆ మేరకు విస్తృత స్థాయి సమావేశం వేదికగా పిలుపునిచ్చింది పీసీసీ నాయకత్వం. అయితే%ొ% పాత వాళ్ళయినా సరే%ొ% వెళ్ళి మళ్ళీ వచ్చినోళ్ళకు పదవులు ఇవ్వబోమని, పార్టీ కోసం పని చేయాల్సి ఉంటుందని చెప్పుకొచ్చింది. సరే%ొ%. వచ్చాక వాళ్ళకు పోస్ట్‌లు ఇస్తారా? లేదా? అన్నది వేరే సంగతి. అలా పిలుపునివ్వడం మాత్రం మెజార్టీ కాంగ్రెస్ నేతలకు నచ్చడం లేదట. ముందు ఇక్కడ ఉన్నవాళ్ళకే దిక్కు లేదని అంటుంటే%ొ% బయటికి వెళ్ళిపోయినవాళ్ళని కూడా రప్పించి ఏం చేద్దామనుకుంటున్నారంటూ పార్టీలో టాక్ మొదలైంది. రకరకాల వలస నాయకులతో ఇప్పటికే పార్టీ కిటకిటలాడుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ ఇచ్చేశారు చాలామంది. వీళ్ళలో కొందరికి టికెట్స్ వచ్చాయి.. ఇంకొందర్ని పదవులు వరించాయి. కానీ%ొ% దశాబ్దాలుగా పార్టీని అంటిపెట్టుకుని ఉండి, ఎన్నికల్లో కష్టపడ్డ చాలా మందికి అవకాశాలు రాకుండా పోయాయి. దీనికి తోడు..ఎన్నికల తర్వాత పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ రాగం పాడుతున్నారు. వాళ్ళు లాంఛనంగా పార్టీలో చేరారా లేదా అన్న చర్చను కాసేపు పక్కనపెడితే%ొ% ప్రభుత్వానికి అనుకూలంగానే ఉన్నారన్నది పరిశీలకుల మాట. ఇప్పుడు ఆయా నియోజకవర్గాల్లో%ొ%. కాంగ్రెస్ నాయకులే పరాయి వాళ్ళుగా మారిపోయిన పరిస్థితి ఉంది. ఎమ్మెల్యేల అనుచరుల పేరుతో కొత్తగా వచ్చిన వాళ్ళకే నియోజకవర్గాల్లో అవకాశాలు దక్కుతున్నాయి తప్ప మమ్మల్ని అస్సలు పట్టించుకోవడం లేదన్న అసహనం ఆ పది సెగ్మెంట్స్‌లోని కాంగ్రెస్ ద్వితీయ శ్రేణిలో పెరుగుతోంది. ఉన్నవాళ్ళకే దిక్కులేని ఈ పరిస్థితుల్లో%ొ% బయటికి వెళ్లిన వాళ్ళని మళ్ళీ వెనక్కి రండని పిలవడం ఎందుకన్న చర్చ జరుగుతోంది.క్లిష్ట సమయంలో పార్టీని వదిలేసి పోయిన వారిని.. అధికారంలోకి రాగానే ఆహ్వానించడం ఏంటన్నది ఎక్కువ మంది నేతల ప్రశ్న. మరోవైపు సుమారు 25 నియోజక వర్గాల్లో కొత్త%ొ%పాత పంచాయతీ నడుస్తోంది. వాటి మీదనే ఇప్పటిదాకా ఫోకస్ పెట్టకుండా పోయిన వాళ్ళు మళ్లీ రండి, ఘర్ వాపసీ అంటూ పిలుపులు ఇవ్వడం కరెక్ట్ కాదన్న వాదన బలంగా వినిపిస్తోంది కాంగ్రెస్ పార్టీలో. బయట ఉన్న నేతలు తిరిగి రావడం వల్ల తలనొప్పులు తప్పితే ఉపయోగం ఉండబోదని, దానికి బదులు ఉన్న పంచాయితీల్ని సెటిల్ చేసుకుంటేనే ఎక్కువ ఉపయోగం అన్న అభిప్రాయం బలపడుతోంది గాంధీభవన్‌లో. పాత కొత్త నేతలు కలిసి పని చేసేలా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయకుండా%ొ% మళ్లీ గెట్లెత్తితే%ొ%. తలకు మించిన భారం అవుతుందంటున్నారు ఎక్కువ మంది సీనియర్స్. రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ పాతకొత్త పంచాయితీ మీద ఇప్పటిదాకా దృష్టి పెట్టలేదు. పిలిచి మాట్లాడితే చాలావరకు సమస్యలు సద్దుమణిగే అవకాశం ఉన్నా%ొ% ఆ పని మాత్రం జరగడం లేదంటున్నారు పార్టీ నాయకులు. చెయ్యాల్సిన పని చేయకుండా ఇప్పుడు కొత్తగా.. రండి బాబు రండని హారతి పళ్ళేలతోరెడీఅయిపోతేసమస్యలు పెరగడంతప ్పైసాప్రయోజనంఉండదన్న మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి గాంధీభవన్‌లో. ఈ వాదనను పార్టీ పెద్దలు చెవికెక్కించుకుంటారా లేదా అన్నది చూడాలంటున్నారు పొలిటికల్ పండిట్స్.

### ముత్యాలమ్మ ఆలయం దగ్ధం
### వందలాదిమంది భక్తుల ఆందోళన

పశ్చిమగోదావరి మొగల్తూరు లో ముత్యాలమ్మ ఆలయం దగ్ధం పై విశ్వహిందూ పరిషత్,ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు పిలుపు ఇవ్వటంతో అమ్మవారి గుడి సమీపంలోకి వందలాదిమంది భక్తులు ఆందోళన చేపట్టారు. ఆలయాన్ని దగ్ధం చేసిన దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు ఆలయ ప్రాంగణం అంతా శ్రీ రామ నామస్మరణంతో మార్మోగింది. ఐదు రోజులలో దోషులను అరెస్ట్ చేయాకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరిక చేశారు హిందూ దేవాలయాలు పై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలు చేయాలాంటు వందలాది భక్తులతో భారీ ర్యాలీగా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్టేషన్ చుట్టూ భారీగా పోలీసులును మోహరించారు

అనంతరం డిఎస్పి శ్రీ వేదకు ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ నాయకులు వినతి పత్రం అందజేస్తూ హిందూ దేవాలయంలో కాపాడాలని జరిగిన సంఘటనకు బాధ్యులను ఐదు రోజుల్లో పట్టుకుని శిక్షించాలని లేదంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ నాయకులు అన్నారు

# చికాగోలో స్వామి వివేకానందుడి చరిత్రాత్మక ప్రసంగానికి 132 ఏళ్లు
## -సర్వమత సమ్మేళనానికి తొలిసారిగా హాజరైన స్వామి వివేకానందుడు



Swami Vivekananda at the World Parliament of Religions, Chicago, 1893

1893లో చికాగో వేదికగా జరిగిన సర్వమత సమ్మేళనానికి తొలిసారిగా హాజరైన స్వామి వివేకానందుడు.. ఒక్క మాటతోనే ప్రపంచాన్ని భారతవైపు తిప్పుకునేలా చేశారు. చికాగోలో సర్వమత సమ్మేళనం 1893, సెప్టెంబరు 11న ప్రారంభమైంది. ఈ మహాసభకు వివిధ దేశాలకు చెందిన వేలాది మంది ప్రతినిధులు హాజరయ్యారు. వీరందరిలో కెల్లా భారత్ తరఫున పాల్గొన్న స్వామి వివేకానంద పిన్న వయస్కుడు. ఈ సమ్మేళనానికి హాజరైన వారంత తమ ప్రసంగ పాఠాలను ముందుగానే తయారు చేసుకున్నారు. అయితే స్వామిజీ దగ్గర అలాంటిదేమి లేదు. అందుకే తన ప్రసంగాన్ని చివరలో ఉంచమని సభాధ్యక్షుడికి విజ్ఞప్తి చేశారు. అయితే వివేకానందుడు దాదాపు రెండు నెల ముందే అమెరికా చేరుకున్నారు.స్వామిజీ చికాగో నగరానికి జూలైలోనే చేరుకొన్నారు. కానీ విశ్వమత సభలు సెప్టెంబరులో ప్రారంభమవుతాయని, ఆ సభల్లో పాల్గొనడానికి ధ్రువ ప్రత్రాలు తప్పనిసరి అని, అవి ఉన్నా వక్తలను అనుమతించే సమయం ఎప్పుడో దాటి పోయిందని తెలిసి బాధపడ్డారు. అక్కడి వాతావరణానికి తట్టుకోలేక ఇబ్బంది పడ్డారు. బోస్టన్ నగరంలో ఖర్చు తక్కువని ఎవరో చెప్పగా విని అక్కడకు రైలులో వెళ్లారు . బోస్టన్ చేరుకున్న వివేకానందుడికి హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జేహెచ్ రైట్స్‌తో పరిచయం ఏర్పడింది. విశ్వమత సభలో పాల్గొనడానికి తనకు అనుమతి పత్రం కావాలని స్వామిజీ ఆ ప్రొఫెసర్‌ను అడిగితే... మిమ్మల్ని ధ్రువపత్రం అడగడమంటే "సూర్యుడికి ప్రకాశించే హక్కు ఎవరిచ్చారని అడగడమే" అని చెప్పి "ఈ వ్యక్తి మేధస్సు, పాండిత్యం మన దేశంలోని గొప్ప గొప్ప పండితులను అందరిని కలిపితే వచ్చే పాండిత్యం కన్నా చాలా గొప్పదని అందులో రాశారు.అమెరికా సోదర సోదరీ మణులారా.. అని స్వామీ వివేకానంద తన ప్రసంగాన్ని ప్రారంభించగానే దాదాపు మూడు నిమిషాల పాటు కరతాల ధ్వనులతో ప్రాంగణం దద్దరిల్లింది. వివేకానందుడి ప్రేమ పూర్వక పిలుపునకు సభికులు దాసోహం అన్నారు. భారతీయ ధర్మం అన్ని మతాలను గౌరవిస్తుందని, చిన్న చిన్న నదులు ప్రవహించి చివరికి సముద్రంలో చేరిన విధంగా అన్ని మతాల గమ్యం భగవంతుడిని చేరుకోవడమేని అన్నారు. దీని కోసం ఎవరూ మతం మార్చుకోవాల్సిన అవసరం లేదని, తమ మతం మాత్రమే గొప్పదని భావించే వారు బావిలో కప్పల లాంటి వారని వ్యాఖ్యానించారు. ఆ అద్భుత ప్రసంగం శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంది. దీంతో స్వామిజీ గొప్పదనమే కాదు, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు తెలిసి వచ్చింది. ఫోటోతో పాటు స్వామి వివేకానంద -ది సైక్లోనిక్ మాంక్ ఆఫ్ ఇండియా అని పోస్టర్స్ ముద్రించి చికాగో నగరంలో వేలాడదీశారు. ఇది జరిగి నేటికి 132ఏళ్లు పూర్తయింది.

# తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న రెబల్ స్టార్ కృష్ణంరాజు
## -నేడు ఆయన వర్ధంతి



తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప సినీ నటుడు రెబల్ స్టార్ కృష్ణంరాజు.. ఆయన పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో 1940 జనవరి 20న జన్మించారు. కృష్ణంరాజు పూర్తి పేరు ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు. 1970, 1980లలో 183 తెలుగు సినిమాలలో నటించాడు. ఆ తరువాత రాజకీయాలలో ప్రవేశించాడు. భారతీయ జనతా పార్టీ తరఫున 12 వ లోక్‌సభ ఎన్నికలలో కాకినాడ లోకసభ నియోజకవర్గం నుంచి గెలుపొందినాడు. ఆ తరువాత 13 వ లోక్‌సభకు కూడా నరసాపురం లోకసభ నియోజకవర్గం నుంచి ఎన్నికై అటల్ బిహారీ వాజపేయి మంత్రివర్గంలో స్థానం సంపాదించాడు. మార్చి 2009లో భారతీయ జనతా పార్టీని వీడి ప్రజారాజ్యం పార్టీలో చేరినాడు. తరువాత జరిగిన ఎన్నికల్లో రాజమండ్రి నుంచి లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయాడు. కృష్ణంరాజు టాలీవుడ్ ఇండస్ట్రీలో 1966 లో తన మొట్టమొదటి సినిమా చిలక గోరింక సినిమాలో నటించారు ఈ సినిమా పెద్ద హిట్ అయింది కృష్ణంరాజుకు నంది అవార్డు కూడా లభించింది 1967లో ఎన్టి రామారావు తో కలిసి శ్రీకృష్ణ అవతారం సినిమాలో నటించారు 1968 వ సంవత్సరంలో కృష్ణంరాజు నటించిన నేనంటే నేను సినిమాలో విలన్ గా నటించారు ఇలా 183 కన్నా ఎక్కువ సినిమాల్లో నటించారు కృష్ణంరాజు మొదట సీతాదేవిని పెళ్లి చేసుకున్నారు సీతాదేవి చనిపోయిన తరువాత 1996లో శ్యామల దేవిని పెళ్లి చేసుకున్నారు ఈ దంపతులకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు టాలీవుడ్ హీరో ప్రభాస్ కి కృష్ణంరాజు పెదనాన్న అవుతాడు అనారోగ్యంతో బాధపడుతున్న కృష్ణంరాజు 11 సెప్టెంబర్ 2022వ సంవత్సరంలో 82 సంవత్సరాల వయసులో

# న్యూయార్క్ 9/11 దాడులకు 24ఏళ్లు...!
## -ఉగ్రదాడులతో వణికిపోయిన న్యూయార్క్ నగరం



అమెరికా న్యూయార్క్ నగరంలో ఉన్న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై అల్‌ఖైదా ఉగ్రవాదులు దాడులకు దిగారు. నాలుగు విమాన్లను హైజెక్ చేసి ట్విన్ టవర్స్‌ను కూల్చేశారు. 2001 సెప్టెంబరు 11వ తేదీన జరిగిన దాడులతో న్యూయార్క్ నగరం చిగురటాకులా వణికిపోయింది. సెప్టెంబర్ 11... ఈరోజును ప్రపంచమంతా గుర్తుచేసుకుంటుంది. ఎందుకంటే ఇదేరోజున అమెరికా వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై దాడి జరిగింది. దీంతో ప్రపంచ ప్రజలు ఉలిక్కిపడ్డారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై దాడి చేసిన ఉగ్రవాదులు మారణహెూమం సృష్టించారు. ఈ దుర్ఘటన జరిగి 24ఏళ్లు గడిచినా.. నేటికి అమెరికన్లే కాదు... ప్రపంచ ప్రజలు కూడా ఈ దుర్ఘటనను మరిచిపోలేరు. అల్‌ఖైదా ఉగ్రమూక విమానదాడులు జరిపి దాదాపు మూడువేల మందిని పొట్టన పెట్టుకున్నారు.అమెరికా న్యూయార్క్ నగరంలో ఉన్న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై అల్‌ఖైదా ఉగ్రవాదులు దాడులకు దిగారు. నాలుగు విమాన్లను హైజెక్ చేసి ట్విన్ టవర్స్‌ను కూల్చేశారు. 2001 సెప్టెంబరు 11వ తేదీన జరిగిన దాడులతో న్యూయార్క్ నగరం చిగురటాకులా వణికిపోయింది. ఉగ్రదాడితో వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ ట్విన్ టవర్స్ నేలకూలాయి. ఈ దాడుల్లో సుమారు మూడువేల మంది చనిపోగా... మరో ఆరువేల మంది గాయాలపాలయ్యారు. 9/11దాడులతో మనదేశ వాణిజ్య రాజధాని ముంబై సహా అనేక దేశాల్లో పలు కీలక నగరాల్ని అమెరికా విదేశాంగ శాఖ అప్రమత్తం చేసింది. దేశవ్యాప్తంగా రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలు, అణుకేంద్రాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.అమెరికా న్యూయార్క్ నగరంలో వరల్డ్ ట్రేడ్ సెంటర్ టవర్లపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నేటితో 24ఏళ్లు పూర్తయ్యాయి. అందుకే సెప్టెంబర్ 11 అంటే చాలు అమెరికన్లు ఉలిక్కిపడుతుంటారు. అల్‌ఖైదా ఉగ్రవాదులు సృష్టించిన ఈ భీకర విధ్వంసం నుంచి తేరుకోవడానికి అమెరికాకు చాలా ఏళ్లే పట్టింది. అనంతరం ఉగ్రమూకల ఏరివేత చర్యల్లో భాగంగా అమెరికా తమ బలగాల్ని ఆఫ్ఘాన్‌లో మోహరించి ..సరిగ్గా న్యూయార్క్ దాడులు జరిగిన పదేళ్లకు అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్‌ను తుదముట్టించింది.







రాజ్యసభ ఎంపీ అనిల్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ తినిపించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, శు భాకాంక్షలు తెలిపిన ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ తదితరులు

# వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు యాంత్రిక పరికరాల కేటాయింపు

## దండేపల్లి మండలం వ్యవసాయ అధికారి గొర్ల రంజిత్ కుమార్




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 10 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలానికి కింది యాంత్రిక పరికరాలు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గొర్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ...రైతులు దరఖాస్తులు సమర్పించవలసిన చివరి తేదీ 15 సెప్టెంబర్ 2025. కేటాయించిన పరికరాల వివరాలు,బ్యాటరీ స్ప్రేయర్లు : జనరల్ %-%243,ఎస్సీ%-%21, ఎస్టీ%-%17,మొత్తం%-% 281,పవర్ స్ప్రేయర్లు : జనరల్ %-%42,ఎస్సీ%-%4,ఎస్టీ %-%3,మొత్తం%-%49, సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్ :జనరల్ %-% 2,మొత్తం%-%2 డిస్క్ ప్లౌ / కల్టివేటర్ /ఎంబిప్లో/కేజీ వీల్స్/హారో :జనరల్%-%14, ఎస్సీ%-%1,ఎస్స్%-%1,మొత్తం%-%16,రోటవేటర్లు : జనరల్ %-% 15, ఎస్సీ%-%1,ఎస్టీ%-%1, మొత్తం%-%17,బ్రష్ కట్టర్స్ : జనరల్ %-%4, మొత్తం %-4 %పవర్ విడర్ : జనరల్ %-% మ1,మొత్తం%-%1,పవర్ టిల్లర్ : జనరల్ %-%4, మొత్తం%-%4,దరఖాస్తుకు అవసరమైన పత్రాలు:

దరఖాస్తు ఫారం

ఆధార్ కార్డు జిరాక్స్

పట్టా పాస్ బుక్ జిరాక్స్

(ట్రాక్టర్ సంబంధిత పరికరాల కోసం)ట్రాక్టర్ ఆర్ సి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జిరాక్స్,ముఖ్య సూచనలు:

మహిళా రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

తరువాత చిన్న, సన్నకారు రైతులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వబడును.

దరఖాస్తు ఫారం లో మీ ఫోన్ నెంబర్ మరియు ఆధార్ నెంబరు కరెక్ట్ గా నమోదు చేయగలరు.

అదేవిధంగా దరఖాస్తు ఫారం తో ఫోటో జత చేయడం మరవద్దు

కావలసినవారు తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద దరఖాస్తు చేసుకోవచ్చు రాయితీలు 40% శాతం నుంచి 50% వరకు ఒక్కో పరికరం మీద సబ్సిడీ సీలింగ్ అమౌంటు అనేది ఉన్నది.అదేవిధంగా చిన్న సన్నగా రైతుకు మీడియం మరియు పెద్ద రైతుకు సబ్సిడీ కూడా వేరుగా ఉన్నది.మరిన్ని వివరాలకు దండేపల్లి మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో గాని విస్తరణ అధికారులు లను సంప్రదించగలరు.

# లకారం ట్యాంక్ బండ పై స్వచ్ఛ శ్రమదానం




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్10 (ప్రజాబలం)** ఖమ్మం 3హెచ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మరియు లకారం ట్యాంక్ బండ్ వకర్స్ క్లబ్ సభ్యులు ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు నగర పాలక సంస్థ ఖమ్మం వారి వందరోజుల స్వచ్ఛ భారత్ స్వచ్ఛ తెలంగాణ కార్యచరణ ప్రణాళికలు భాగంగా బుధవారం లకారం ట్యాంక్ బండ పై లకారం ట్యాంక్ బండ స్వచ్ఛ శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ సభ్యులు కడవెండి వేణుగోపాల్ పాల్గొన్నారు లకారం చెరువు అల్పాహారం షాపులో వద్ద చెత్త డబ్బాలలో వేయకుండా అటు ఇటు పడవేసిన ప్లాస్టిక్ సీసాలను ఖాళీ సంచులలో నింపారు అలాగే బర్తడే పార్టీలు చేసుకుని పడవేసిన చెత్తను కూడా ఎత్తివేశారు . పర్యావరణాన్ని పరిరక్షించుటకు అందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు . ఓపెన్ జిమ్ , చెరువులు మూలన పేర్కొన్న చెత్తను లోపలికి దిగి తాడు సంచుల సహాయంతో ధైర్యంగా బయటికి తీశారు పరిశుద్ధ పర్యావరణం ఆశించి శ్రమదానంలో పాల్గొన్న వారికి అలాగే స్వచ్ఛ పర్యావరణం ఆస్వాదించే వారికి వచ్చే వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ డిపిసి రావు , డా. కడవెండి వేణు గోపాల్ ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్%డ% ప్రెసిడెంట్ మరియు సభ్యులు ఖలీల్ అస్మద్ వెంకన్న బండారి శ్రీనివాస్ వసంతరావు లీలావతి కేఎంసీ సూపర్వైజర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

ఈ నెల 14, 15 తేదీలలో తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ కు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. సదస్సు జరగనున్న రాహుల్ కన్వెన్షన్ సెంటర్, అతిథులు బస చేయనున్న హోటల్ గదులను పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూడాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఎవరికి కేటాయించిన విధులు వారు చక్కగా సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. వచ్చిన అతిథులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతు మాధవ్, రవి, ఏసిపి మూర్తి, మధు, డి.ఈలు రమణ, మహేష్, మధు, శిల్ప , వెంకట ప్రసాద్, లలిత, రాజు, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తేవాలి. న్యాయవాదులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మేడ్చల్ వార్ అసోసియేషన్ సభ్యుడు అడ్వకేట్ సురేష్ బాబు, ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు జహంగీర్ అలీ లపై ఇటీవల కొందరు గుండాలు జరిపిన దాడిని బుధవారం వేములవాడ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తూ, దాడులకు నిరసనగా కోర్టు ప్రధాన ద్వారం ముందు నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులకు తగిన రక్షణ చట్టాన్ని తీసుకువచ్చి, వెంటనే అమలు చేయాలని, దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, న్యాయవాదులు గుడిసె సదానందం, రేగుల దేవేందర్, పిట్టల మనోహర్, పెంట రాజు, కమటం అంజయ్య, కొడిమ్యాల పురుషోత్తం, పర్లపల్లి అంజయ్య, నక్క దివాకర్, పంపరి శంకరయ్య, గుజ్జే మనోహర్, బీమా మహేష్ బాబు, జనార్ధన్, గుడిపల్లి మహేష్, కనికరపు శ్రీనివాస్, వడ్లకొండ శ్రీకాంత్, పొత్తూరు మల్లేశం, మారు ముఖం అనిల్ కుమార్, తాహెర్ పాషా, హనుమంత రెడ్డి, హరికృష్ణ, మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ, సుజాత, సరిత, నయీమా నా సారి తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ఆవిష్కరణకు దశాబ్ద కాలమా నియోజకవర్గంలో బడా నాయకులు ఉన్న బాధ్యత లేదా యువత మేలుకో ఆత్మాభిమాన కర్తను ప్రారంభించుకో ముసుగు తొలగించేది ఎప్పుడు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (సెప్టెంబర్ 10 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ నియోజకవర్గం మండలంలోని, జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కలిగిన చింతకుంట,గ్రామంలో, సుమారు పది సంవత్సరాల నుండి చింతకుంట, చౌరస్తాలో బహుజనులు ఏర్పాటు చేసినటువంటి, భారతరత్న,డాక్టర్,బి.ఆర్ అంబేద్కర్, విగ్రహానికి చుట్టిన ముసుగు అలాగే ఉంది, ఇది ఎంత దౌర్భాగ్యం, గ్రామంలోని యువత ఆయనపై గల ఆదరణ, ప్రేమ, ఆత్మఅభిమానం కోసం ఏర్పాటు చేసిన, అప్పుడు ఉన్నటువంటి ఐక్యత లోపించడం వలనో, లేదా ఇతర రాజకీయ కారణాల చేతనో, ఒక దశాబ్ద కాలం నుండి, నీలి జెండా పండుగకు గాని, జాతీయ జెండా పండుగకు గాని, విగ్రహం వద్ద జెండా ఎగురవేసే భాగ్యం ఎప్పుడు కలుగుతుందో అని, యువకులతో, పాటు మేధావులు, ప్రయాణికులు గుసగుసలాడుతున్నారు, మాజీ గ్రామ సర్పంచ్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో, తొందరలోనే ముసుగు తొలగించి, ప్రారంభించాలని వేడుకొనుచున్నారు, ఏదైనా సమస్య ఉంటే, ఆవిష్కరణ తర్వాత రాజీమార్గంలో పరిష్కరించుకోగలరని, ప్రజలు కోరుతున్నారు, దేశానికే వన్ని తెచ్చిన, ప్రతి ఒక్కరికి హక్కులు ప్రసాదించిన, మహానుభావుడిని, ఇలా ముసుగుతో బంధించడం, బాధాకరమని, బహుజన యువత అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.....

# బురదలో కూర్చొని.వినూత్నంగా నిరసన తెలియజేసిన ఆదివాసి గిరిజనులు

అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చిన్నపాసిలి నుండి ఎర్ర బంధ. కే గదపాలెం. కే కొట్నాబెల్లి. %ూ% కోట్నాబెల్లి. రామన్న దొరపాలెం. డోలవానిపాలెం. టి అర్జ పురం గ్రామాలకు 8000 మంది జనాభా కు ఉపయోగపడ(%ూు% ) రోడ్డు నిమిత్త 30-10-2023 సంవత్సరంలో హై ఇంఫాక్ట్ రోడ్డు నిధులు నిమిత్తం( పి ఆర్ ప్రాజెక్ట్స్ వారికి14 కిలోమీటర్ల 6 కోట్ల98 లక్షల రూపాయలతో %దీ% రోడ్డుకు నిధులు మంజూరు చేశారు. 2024 జనవరి నెలలో పనులు మొదలుపెట్టారు. ఆరు కిలోమీటర్ వరకు %+ూదీ% గ్రావెల్. పిక్క వేసి రోలింగ్ చేశారు . మరో రెండు కిలోమీటర్లు పి కోట్నాబెల్లి నుండి రామన్న దొర పాలెం వరకు రోడ్డుని తవ్వేసి వదిలేశారు. ఎందుకు పనులు నిలుపుదల చేశారని ఇంజనీరింగ్ అధికారులు అడిగితే. చేసిన రోడ్డు పనులు బిల్లు అవ్వలేదని. అందువలన నిలుపుదల చేసామని చెప్పారు. బాగున్న రోడ్డును తొవ్వేసి మెట్టలో పైకొచ్చినట్లుగా చేసినటువంటి వాటిని వెంటనే కప్పియాలని అధికారులు చెప్పిన పట్టించుకోలేదు. గత మూడు నెలల క్రితం గొయ్యిల్లో మొక్కలు నాటి వినూత్నంగా ధర్నా నిర్వహించడం జరిగింది దీనికి అధికారులు స్పందించలేదు దీంతో పాత కోట్ని బిల్లి గ్రామానికి కనీసం అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి. వస్తే గొయ్యిల్లో దేవుడు పడతాయి. ఆర్ గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. గతంలో 2008 సంవత్సరంలో చిన్నపాసిల నుండి టీ అధ్యాపురం వరకు 2 కోట్ల 90 లక్షలు నిధులతో %దీ.ు% రోడ్డు నిర్మాణం చేశారు. తారు రోడ్లన్నీ మట్టి రోడ్లుగా మార్చేసి. బ్రదర్ ఓట్లుగా తయారు చేశారు గ్రానైట్ క్వారీలు తిరగడం వల్ల. నేడు భారీ క్వారీ లారీలు వల్ల అతికే బరువు తీసుకెళ్లడంతో రోడ్లన్నీ బురదగా మారిపోయాయి. దీంతో మా ఆదివాసి గిరిజనులు గ్రామ సచివాలయం రావాలంటే 15 కిలోమీటర్ల నర్సి రావాల్సిన పరిస్థితి.

# రాయితీపై వివిధ రకాల యంత్ర పరికరాలు రైతులకు అందుబాటులో కలవు

## లక్షెట్టిపేట వ్యవసాయ అధికారి రామగిరి శ్రీకాంత్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 10 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలానికి మంజూరు మొత్తం 281 యూనిట్లు మంజూరు అవడం జరిగింది.వీటిల్లో బ్యాటరీ స్ప్రేయర్లు-187 పవర్ స్ప్రేయర్లు-32, రోటవేటర్లు-10,సీడ్ కం ఫర్ట్ డ్రిల్ -2,కల్టివేటర్ లేదా కేజ్వీల్ లేదా డిస్క్ హరో-11,బండ్ ఫార్మర్-1, పవర్ విడర్-1,బ్రష్ కట్టర్-3 మరియు పవర్ టిల్లర్-3 అందుబాటులో కలవు.

చిన్న,సన్న కారు రైతులకు, ఎస్సీ ఎస్టీ మరియు మహిళా రైతులకు 50% సబ్సిడీ మరియు ఇతరులకు 40% సబ్సిడీ లేదా ప్రభుత్వం అందజేసే మాక్సిమం సబ్సిడీ లిమిట్ వర్తిస్తుంది.కావున రైతులు ఈ నెల 13వ తేదీలోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి గారిని సంప్రదించి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోగలరు.

అప్లికేషన్ ఫామ్ విత్ ఫోటో

ఆధార్ నకలు,

పట్టా పాస్ పుస్తకం నకలు,

ట్రాక్టర్ తో నడిచే యంత్ర పరికరాలకు మాత్రం రిజిస్ట్రేషన్ కార్డ్ నకలు ఇవ్వాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ భార్యాభర్తల్లో ఒకరిపై మరియు పట్టా పాస్ పుస్తకం ఇంకొకరిపై ఉన్న వర్తిస్తుంది.

ట్రాక్టర్ తో నడిచే పరికరాలు కేవలం అగ్రికల్చర్ పర్పస్ రిజిస్ట్రేషన్ అయిన ట్రాక్టర్లకు మాత్రమే వర్తిస్తుందని లక్షెట్టిపేట మండల వ్యవసాయ అధికారి రామగిరి శ్రీకాంత్ తెలిపారు.

# ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించిన ముగ్గురిపై కేసు.



**ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** ఎల్లారెడ్డిపేట మండలంలో ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించిన ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 1070 పరిధిలో దాదాపు 12,000 గుంటల ప్రభుత్వ భూమిని ఎటువంటి భూమి పత్రాలు లేకుండా గెంటేడి శ్రీనివాస్, తిరుపతి, పెద్ద లక్ష్మి, అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా భూమిని ఆక్రమించుకొని అట్టి భూమిలో వ్యవసాయం చేసుకుంటూ, పంటలు సాగు చేస్తున్నట్లు ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ సుజాత గుర్తించారు.

ప్రభుత్వ భూమిపై అనధికారికంగా సాగు జరుగుతుందని తాసిల్దారు సుజాత ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాహుల్ రెడ్డి కేసు నమోదు చేశారు.

ఈ మేరకు భూమిలో డి ఎన్ఎస్ సెక్షన్ నెంబర్ 163 కింద బోర్డులు కూడా ఏర్పాటు చేయబడినట్లు అధికారులు తెలిపారు. కాగా ప్రభుత్వ భూమిని చెల్లుబాటు పత్రాలు లేకుండా ఆక్రమించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాహుల్ రెడ్డి హెచ్చరించారు.

# వేములవాడలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ ఘనంగా వర్ధంతి వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాడిన దీరవనిత, తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకారుల దోపిడిని ఎదిరించి, రోకలి ఎత్తు ఎదిరించి, ఒక చేత్తో కొడవలి పట్టి, మావోయిస్టుల సిద్ధాంతాన్ని నమ్మిన అలుపెరుగని ధైర్యశాలిని, మహిళల ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, నిమ్మ శెట్టి విజయ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజులు అన్నారు, ప్రజల కోసం భూస్వాములన్ని ఎదిరించి, మహిళా అయినా వెనుకడుగు వేయకుండా తన తెగువను, పోరాటపటిమను, తన స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక చాకలి ఐలమ్మ కొనియాడా రు. నేటి ప్రజాస్వామ్యంలో ఎక్కడైతే అణిచివేతకు, నియంతృత్వానికి గురి అయితే ఆమె చాకలి ఐలమ్మ చూపిన ధైర్యంగా స్ఫూర్తిగా తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హనుమాన్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నరాల శేఖర్, మారం కుమార్, నీలం శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాస్, కృపాల్, మంతె సందీప్, పర్వేజ్, అంజద్ భాషా, అంజయ్య, షాహిద్, దేవరాజు, అరుణ్, పోతు అనిల్ కుమార్, సయ్యద్ బాబా, పులి రవి, శ్రీనివాసరావు, ప్రేమ్ చారి, రాకేష్, మధు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ధైర్య సాహసాలకు మారుపేరు చాకలి ఐలమ్మ.

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ధైర్య సాహసాలకు మారుపేరు చాకలి ఐలమ్మని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రోజున వేములవాడ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాడిన అగ్రకామి మహిళా యోధురాలని, ఆమె ధైర్య సాహసాలు నేటి తరానికి ప్రేరణ ఇస్తున్నాయని పేర్కొన్నారు. ఐలమ్మ చూపిన మార్గంలోనే సమాజం ముందుకు సాగాలంటూ పేర్కొన్నారు. ఆమె చేసిన పోరాటాలు గౌరవించే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం హైదరాబాదులోని కోటి మహిళా కళాశాలకు ఆమె పేరు పెట్టి గౌరవించి, ఆమె కుటుంబ సభ్యులకు రాజకీయంగా గుర్తింపు ఇచ్చిందని పేర్కొన్నారు.

ఈ తరం యువత ఆమె ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బింగి మహేష్, పుల్కం రాజు, తోట రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో పిడుగుపాటు కలకలం.

## ఇంటిపై పిడుగు పడటంతో ఎలక్ట్రానిక్ వస్తువులు ధ్వంసం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని భగవంతు రావు నగర్ లో మధ్యాహ్నం సమయంలో అకస్మాత్తుగా చిన్నపాటి వర్షంతో పిడుగుపాటు చోటుచేసుకుంది. ఆకస్మికంగా భగవంత రావు నగర్ లో పిడుగు ఒక ఇంటి పై పడటంతో ఇంట్లో ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు టీవీ, ఫ్రిడ్జ్, ఫ్యాన్స్ మొదలగు వస్తువులు దెబ్బతిన్నాయి.

ఇంటి పై భాగంలోని గోడకు పిడుగు తగలడంతో కొంత భాగం గోడ కూలిపోయింది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురి అయ్యారు. అయితే ఇంట్లో ఉన్నవారికి ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడం ఉపశమనం కలిగించింది.

వర్షాకాలంలో పిడుగుపాటు ఎక్కువగా సంభవించే అవకాశం ఉండడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు పేర్కొన్నారు.

# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాల చెందిన కార్యాలయంలో 40వ వర్ధంతి కార్యక్రమాన్ని బీసీ నేతలు ఘనంగా నిర్వహించి, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ మాట్లాడుతూ వీరనారి చిట్యాల ఐలమ్మ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాడి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుల కనికే తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ అని ఆయన అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరవనిత, తెలంగాణ ఉద్యమకారిణి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక చిట్యాల ఐలమ్మ అని, ఆనాటి సమస్యల పైన ఐలమ్మ పోరాటం చేసినట్లుగా, చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని, ఆమె స్ఫూర్తితో నేటి సమస్యలైనా బడుగు బలహీన వర్గాలు, అట్టడుగు వర్గాలు, దారిద్ర రేఖకు దిగివన ఉన్న వర్గాల అభ్యున్నతి పై బీసీ నేతల కృషి చేయాలని నరేందర్ అన్నారు.

బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉపాధి ఉద్యోగ పరంగా, తదితర అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయుటకు గాను, బీసీ జనాభా తమాషా ప్రకారం అని రంగాల్లో బీసీలకు సమాన వాటాను కల్పించుటకై బీసీలు సమిష్టిగా, సమన్వయనంతో, సమాలోచనలతో, ఉద్యమాలు చేపట్టాలని నరేందర్ బీసీ నేతలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మెరుగు జల బీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, మల్యాల దేవయ్య జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి, జిల్లా బీసీ నేతలు అంబటి సంతోష్, కనపర్తి సుధాకర్, ఉయ్యాల భూమయ్య గౌడ్, సిహెచ్. రామస్వామి గౌడ్, కుంభం రవి, ముదాం తిరుపతి, బూరుగుపల్లి రామస్వామి, మొగిలోజు సత్యం, ఎట్టెం సాయి కృష్ణ, నాగరాజు, రాజేష్, అన్నారపు ఇస్తారి. దూరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలచే కమ్యూనిస్టు యోధురాలు చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు.



**బోయినపల్లి, ( ప్రజాబలం ),** భారత కమ్యూనిస్టు పార్టీ యోధురాలు చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని మహిళలచే ఘనంగా పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రత్న పేట గ్రామంలో మహిళా ల ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ పక్షాన ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

రజాకార్లకు, దొరలకు, దేశ్ముకులకు, భూస్వాములకు, జాగిర్దారులకు వ్యతిరేకంగా ప్రజలలో పెద్ద ఎత్తున చైతన్యం రగిలించిన కమ్యూనిస్టు పార్టీ యోధురాలు చిట్యాల ఐలమ్మ. ఈరోజు సమాజంలో అట్టడుగు వర్గాల, కులాలు, వెనుకబడిన జాతులు ఆత్మగౌరవంతో నిలబడుతున్నారంటే ఆమె స్ఫూర్తి మనకు ఆదర్శమని చెప్పుకోవాలి. నేటి తరం మహిళలు ఆమె ఆదర్శాలను అందిపుచ్చుకొని, ఆమె ఆశయాల సాధనలో నడవాలని పత్రికా ముఖంగా సిపిఎం పార్టీ పక్షాన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, గ్రామ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎట్టకేలకు వేములవాడ మూల వాగు 3వ బ్రిడ్జి పనులు ప్రారంభం.





**వేములవాడ టౌన్,( ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని మూల వాగుపై అసంపూర్తి నిర్మాణంతో ఉన్న మూడవ బ్రిడ్జి నిర్మాణ పనులు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో పనులు ప్రారంభించడం జరిగింది. రెండు జెసిబి లతో బ్రిడ్జి వద్ద భూమి చదును చేసే ప్రక్రియ ప్రారంభమైంది. బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా మొదటగా పిల్లర్ల వద్ద జెసిబి లతో భూమిని చదును చేసే ప్రక్రియ కొనసాగుతుంది. మూడవ బ్రిడ్జి నిర్మాణ పనులు పునః ప్రారంభం కావడంతో వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జర్నలిస్టుల సమస్యల సాధనకు నిరంతరం పోరాటం చేద్దాం .

## టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ,



**మహబూబ్ నగర్ ప్రజాబలం ప్రతినిధి:**జర్నలిస్టుల సమస్యల సాధనకు టిడబ్ల్యూజే ఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిపూర్ణం అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన టిడబ్ల్యూజేఎఫ్ తాలూకా కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల సాధనకై సంఘం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు . కొల్లాపూర్ నియోజక వర్గంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు 30 రోజులు సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేయడం అభినందనీయమన్నారు. ఇండ్ల స్థలాలు సాధించేంతవరకు రాష్ట్ర కమిటీ మీకు సంపూర్ణ



మద్దతుగా ఉంటూ మీరు చేసే పోరాటాలకు మద్దతిస్తామ న్నారు. జర్నలిస్టులు వృత్తిపరంగా చిత్తశుద్ధితో పనిచేస్తూ సంఘానికి వారి సమయం కేటాయించాలన్నారు. అనంతరం కొల్లాపూర్ టి డబ్ల్యూ జే ఎఫ్ తాలూకా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రారంభించుకున్న కార్యాలయాన్ని అంతరాలు లేకుండా కొనసాగించాలని తీర్మానించుకోవడం జరిగింది .అదేవిధంగా తాలూకా కమిటీ సభ్యులు కార్యాలయ నిర్వహణ బాధ్యతలు చూసుకోవాలని తీర్మానించడం జరిగింది. కొల్లాపూర్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు సాధన కోసం కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగించాలని తీర్మానించడం జరిగింది. జర్నలిస్టుల సమస్యల సాధనకై పోరాటం చేయడానికి కమిటీ అందుబాటులో ఉండాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామచంద్రం, తాలూకా అధ్యక్షులు జలకం మద్దిలేటి ,తాలూకా ప్రధాన కార్యదర్శి బచ్చలకూర కురుమయ్య ,కోశాధికారి స్వామి ,కమిటీ సభ్యులు సురేందర్ ,మల్లేష్, రమణ ,రామకృష్ణ ,రవి ,కేశవులు ,శివ, గోవిందు, రమేష్ ,ఉస్మాన్ అలీ, సయ్యద్, విశ్రాంత ఉపాధ్యాయులు సురేందర్, మాజీ మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## పంచలింగాల్ లో మందు అమ్మొద్దు

## ఆవేదనతో రోడ్ ఎక్కిన గ్రామ ప్రజలు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 10 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / పంచలింగాల్ గ్రామంలో మద్యం మత్తులో యువత బానిసలై కుటుంబాలో మనశ్శాంతి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మందు విక్రయిస్తున్న గృహాలను సందర్శించి మంచి మాటలతో మద్యం విక్రయించకండి అని చెప్పడం జరిగిందని తెలిపారు మందు అమ్మే వారి ఇంటి కంటే మందు కొనేవాడి ఇల్లు వల్లకాటిలో మారి కుటుంబంలో మనశ్శాంతి లేక ఒకరిపై ఒకరు ద్వేషాలు పెంచుకుంటూ సమాధానం లేక గొడవలు పడుతున్నారు మద్యం మత్తులో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఆ కుటుంబము ఆ పిల్లలు అనంతలవుతున్నారు కాబట్టి ప్రభుత్వ అధికారుల దృష్టికి కూడా ఈ విషయం తీసుకురావడం జరుగుతుంది కావున మా గ్రామంలో మందు అమ్మకుండావెంటనే అధికారులు స్పందించి చట్టపరమైన ఆంక్షలతో చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సాకారం అవుతున్న పేదల స్వప్నం, ఇందిరమ్మ నివాస గృహం.

## హనుమాజీపేటలో పూర్తయిన మొట్టమొదటి స్లాబ్ నిర్మాణం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం అనే నిరుపేదలకు గృహ స్వప్నాన్ని సహకారం చేస్తుంది. ఈ పథకంలో భాగంగా వేములవాడ గ్రామీణ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన పెద్దపల్లి సుజాతకు మంజూరైన గృహ నిర్మాణం తక్కువ కాలంలోనే తుది దశకు నిర్మాణ పనులు చేరుకున్నాయి. హనుమాజీపేట గ్రామంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇంటి స్లాబ్ బుధవారం రోజున వేయడం పూర్తవడంతో, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా అద్దె ఇంట్లో నివసిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సుజాతకు సొంత ఇంటి కల సహకారం కావడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేసింది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషివల్లే ఈరోజు మా కుటుంబానికి సొంత గృహం లభించింది అని సుజాత కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల ఎల్ల గౌడ్, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేక స్రవంతి- హరి నందన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ చిలుక ప్రభాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఆవునూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో

## సాకలి ఐలమ్మకు ఘన నివాళి.



**కొల్లాపూర్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని టీ డబ్ల్యూ జే ఎఫ్ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు.

కొల్లాపూర్ పట్టణంలో టిడబ్ల్యూజేఎఫ్ తాలూకా కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ ఆధ్వర్యంలో కార్యాలయ సమీపంలో ఉన్న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిపూర్ణం మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల సాధనలో వీరనారిమని సాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని పోరాటాల కొనసాగించాలని సంఘ సభ్యులకు పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ సాధన లో సాకలి ఐలమ్మ పాత్ర గురించి సంఘ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లాఅధ్యక్షులు చక్కెర రామచంద్రన్ ,అధ్యక్షులు జలకం మద్దిలేటి ,ప్రధాన కార్యదర్శి బచల కూర కుర్మయ్య,కోశాధికారి స్వామి, కార్యవర్గ సభ్యులు సురేందర్ ,మల్లేష్,రమేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

### శేరిలింగంపల్లి జోన్ లో

### పారిశుద్ధ్య కార్యక్రమాల తనిఖీలో

### జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**

హైదరాబాద్, సెప్టెంబర్ 10, 2025:పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి...సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు.

బుధవారం శేరిలింగంపల్లి జోన్ పరిధి యూసుఫ్‌గూడ, ఎర్రగడ్డ, బోరబండ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను

జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్

తనిఖీ చేశారు.

క్షేత్రస్థాయిలో చెత్త తొలగింపు, స్వీపింగ్, వ్యర్థాల నిర్వహణపై సానిటేషన్ అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావులతో సమీక్షించారు.

స్థానికులతో కమిషనర్ మాట్లాడారు.

ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ కమిషనర్ ప్రశ్నించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు జిహెచ్ఎంసీ సిబ్బందికి సహకారం అందించాలని కోరారు.

క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా సాగేలా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జోనల్, సర్కిల్ అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు

సకాలంలో చెత్త సేకరణకు వెంటనే చేపడుతూ పరిశుభ్రత నెలకొనేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆర్ వి కర్ణన్ సూచించారు.

## శేరిలింగంపల్లి జోన్ లో జిహెచ్ఎంసీ కమిషనర్

## ఆర్ వి కర్ణన్ పారిశుద్ధ్య కార్యక్రమాల తనిఖీ



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** సానిటేషన్ అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావు లతో కలిసి యూసుఫ్‌గూడ, ఎర్రగడ్డ, బోరబండ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్.

చెత్త తొలగింపు, స్వీపింగ్, వ్యర్థాల నిర్వహణపై అధికారులతో సమీక్ష

స్థానికులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో సమస్యలను కమిషనర్పరిశుభ్రత నెలకొనేలా చర్యలు చేపట్టాలని అధికారులు,సిబ్బందికి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశం.

## ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 10:** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మురిమడుగుల మల్లయ్య అనే 58 సంవత్సరాల వ్యక్తి మృతి చెందాడు.మృతుడు డయాలసిస్ పెసెంట్.నిన్న సాయంత్రం కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటకు వెళ్లి ఇంటికి వచ్చి కుర్తిలో కూర్చొని ఉండగా నొట్లోనుంది నూరుగులు రావడంతో లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి చనిపోయాడు.మృతుడు పాము కాటుతో చనిపోయాడా లేక అనారోగ్యంతో చనిపోయాడా విచారణ జరిపి తగు చర్య తీసుకోగలరని మృతుని కొడుకు అరుణ్ పిర్యాదు మేరకు కేసు ఎస్సై-2 రామయ్య నమోదు చేసుకొని నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని లక్షెట్టిపేట ఎస్సై జి సురేష్ తెలిపారు.

# ప్రజాభిప్రాయ సేకరణ








భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ సందర్భముగా బుధవారం రోజున  మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని మై హోమ్ కూడలి పరిసర ప్రాంతాలలో స్థానికులను కలవడం జరిగినది.

ఈ సందర్భంగా ఆర్.ఎం.సి ప్లాంట్ మూలాన రహదారి మొత్తంగా దెబ్బతిన్నదనీ, ఈ విషయంలో పలు మార్లు మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగినదని తెలిపినారు.

వాస్తవానికి గత కొన్ని సంవత్సరములుగా ఆర్.ఎం.సి ప్లాంట్ మూలాన వాతావరణ కాలుష్యం వలన పిల్లలు వయోజనులు అనారోగ్యం పాలవడం నానా అవస్తలు పడడం, పాఠశాల విద్యార్థుల బస్సుల రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్ని విషయాలు సవివరముగా పెద్ద పెద్ద రాజకీయ నాయకులకు తెలిపి సహకారాన్ని అందించిమని ప్రాధేయ పడడం జరిగినను లాభం లేకుండడం వలన, ప్రజా సంక్షేమ కోరి స్థానిక సంస్థ ది సిటిజన్స్ కౌన్సిల్ జోక్యం చేసుకొని గౌరవ హై కోర్టును ఆశ్రయించడం వలన ఎట్టకేలకు గౌరవ హై కోర్టు ఇచ్చిన తీర్పు ననుసరించి సదరు ఆర్.ఎం.సి ప్లాంట్ ను మూసివేయడం జరిగినది.

అట్టి ప్లాంట్ మూసి వేసినను వారి నిర్వాకం వలన దెబ్బతిన్న రహదారి మాత్రం అలాగే ఉన్నదని స్థానికులు వాపోతూ మునిసిపల్ అధికారులకు తెలిపితే ఇట్టి రహదారి గండిపేట క్యాండుట్ కాలువకు అనుసంధానంగా ఉన్నదని సదరు అధికారులకు తెలిపి వారి అనుమతి కొరకు వేచి చూస్తున్నామని, అనుమతి రాగానే రహదారి మరమ్మత్తులు చేపడతమని మీన మేషాలు లెక్కిస్తున్నారు.

నిజ నిర్ధారణగా ఇట్టి రహదారి గండిపేట క్యాండుట్ కాలువకు అనుసంధానంగా ఉన్న మాట వాస్తవం కాగా మరి గతంలో బందోబస్తుగా వేసిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డుకు అనుమతి ఉన్నదా ? ఉన్నట్లయితే మళ్ళీ ఇప్పుడు మరమ్మత్తులు చేయడానికి అనుమతి

అవసరమా ? లేక ప్రజలను మభ్యపెట్టడానికి అనుమతి అసరమణి అధికారులు కాకమ్మ కథలు చెబుతూన్నారా ? అసలుకు గతంలో అనుమతి గైకొన్నారా ? లేదా అన్ని విషయాలు సవివరముగా మునిసిపల్ అధికారులు ప్రజలకు తెలియ పరచ వలసిన అవసరం ఎంతైనా ఉందని మరియు ప్రజా సొమ్ము దుర్వినియోగం కావడానికి కారణమైన రహదారి దెబ్బతీనడానికి సంబంధించిన ఆర్.ఎం.సి ప్లాంట్ యాజమాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకోన్నారా ? లేదా ఇప్పుడు తీసుకుంటారా ? ప్రజలకు తెలియ పరుస్తూ వెంటనే సదరు రహదారి పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని ప్రజల తరపున బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, గోరుకంటి విఠల్, బొడ్డు శ్రీధర్, మొహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, బాబు రావు, మహేందర్, తిరుపతి, దేవి తది తరులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్డీవో కార్యాలయం ముట్టడించిన డబుల్ బెడ్ రూమ్ బాధితులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 10 ( ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** అందోల్- జోగిపేట మున్సిపాలిటీలో డబుల్ బెడ్ రూమ్ రచ్చ కొనసాగుతుంది, గత రెండు రోజుల క్రితం డబుల్ బెడ్ రూమ్ లో నివసించని వారిని, గుర్తించిన మున్సిపల్ అధికారులు, ఎంక్వయిరీ చేసి నోటీసులు అందజేశారు, దీంతో అధికారుల తీరును నిరసిస్తూ, ఆర్డీవో కార్యాలయాన్ని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, ముట్టడించి, కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు, మేము అక్కడే ఉంటున్న, మేము పనులకు వెళ్లిన సమయంలో వచ్చి కక్ష సాధింపుతో, అధికారులు నోటీసులు ఇచ్చారని, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వెంటనే ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని, ఆర్డీవో పాండు, కు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆర్డీవో పాండు, మాట్లాడుతూ, మళ్లీ మా అధికారులు వచ్చి ఎంక్వయిరీ చేస్తారని, డబుల్ బెడ్ రూమ్ లో ఎవరు నివసించారో వారికి నోటీసులు ఇచ్చి స్వాధీనం చేసుకుంటామని, అనడంతో లబ్ధిదారులంతా, ఆర్డీవో తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు, మేము ఇళ్ల నుండి పొట్టకుటి కోసం పనులకు వెళ్తాము, రోజు ఎంక్వయిరీ పేరుతో మమ్మల్ని వేధించడం సరికాదని, ఆర్డీవో పాండు తీరుపై మండిపడ్డారు, కెసిఆర్ హయాంలో డ్రా పద్ధతిలోనే, డబుల్ బెడ్ రూములు కేటాయించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక, కెసిఆర్ ఇచ్చిన డబుల్ బెడ్రూంలో గుంజుకోవడానికి, మీరెవరని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు అధికారులను ప్రశ్నిస్తున్నారు వెంటనే అధికారులు ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని, వారు డిమాండ్ చేశారు....

## వేములవాడ మదీనా మజీద్ హాల్ ఫ్లెక్సీ వివాదం.
## బి ఆర్ ఎస్ నేత పర్వేజ్  ఆగ్రహం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీలో మదీనా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో హాల్ నిర్మాణ అభివృద్ధి నిధులు మంజూరు కార్యక్రమం బుధవారం రోజున ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై మజీద్ కమిటీకి నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. మైనార్టీ వర్గాల అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.

అయితే ఈ కార్యక్రమంలో మదీనా మజీద్ కమిటీ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వివాదానికి దారి తీసాయి. మదీనా మస్జీద్ కమిటీ అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులకు ఫోటోలు ఫ్లెక్సీలో లేకుండా, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల ఫోటోలు మాత్రమే ఉండడం స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. మదీనా మజీద్ వేములవాడ పేరిట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో కమిటీ సభ్యులను విస్మరించడం పెద్ద తప్పిదమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సంఘటనపై బి ఆర్ ఎస్ నాయకుడు పర్వేజ్  తీవ్రహాగ్రం వ్యక్తం చేశారు. మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేసిన కృషిని మేము  స్వాగతిస్తున్నామని, మదీనా మజీద్ పేరిట పెట్టిన ఫ్లెక్సీలలో కమిటీ సభ్యుల ఫోటోలు లేకపోవటం సిగ్గుచేటు, మజీద్ నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలలో కార్యవర్గ సభ్యుల పాత్ర కీలకమని ఆయన వ్యాఖ్యానించారు.

## శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్న 79 సంవత్సరాల వృద్ధులను అరుదైన శాస్త్ర చికిత్స అందించి కాపాడిన యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 10 (ప్రజాబలం)** ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్డు ప్రాంతానికి చెందిన 79 సంవత్సరాల వృద్ధురాలు శ్రీమతి మేదరపు జానికమ్మ శ్వాసకోశ వ్యాధి మరియు గుండె సంబంధిత సమస్యలు తీవ్రమైన పొడి దగ్గు , శరీర నొప్పులు , కరోనరీ ఆర్టరీ వ్యాధి , డయాబెటిస్ మెల్లిటస్ టైప్ 2 , రక్తపోటు మరియు బ్రోన్సియల్ ఆస్తమాతో సహా వివిధ అనారోగ్యాలతో బాధపడుతు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ ను సంప్రదించగా యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం అరుదైన శాస్త్ర చికిత్స అందించింది విజయవంతంగా ఆమె ప్రాణాలు కాపాడమని బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ బి విశ్వేశ్వరన్ పేర్కొన్నారు . హాస్పిటల్ లో జాయిన్ అయిన అప్పటికి పేషేంట్ పరిస్థితి క్లిష్టంగా ఉందని  అధిక రక్తపోటు , కీటోన్లతో రక్తంలో చక్కెర స్థాయిలు అనియంత్రంగా మరియు హైపోకలేమియా సమస్యలు ఉన్నాయని టుడి ఎకో, ఏ బి సి , సీటి థొరాక్స్ సహా అవసరమైన పరీక్షలు చేయగా ఊపిరితిత్తుల పైభాగం మరియు నోడ్యులర్ పరేన్అమల్ అస్పష్టత రెండింటిలోనూ తేలికపాటి సెంట్రలోబ్యులర్ ఎంఫిసెమాటస్ మార్పులను ఇన్ఫెక్టివ్ కారణాన్ని సూచిస్తున్నట్లు వెల్లడించాలని అన్నారు . ఆమెకు అధునాతన పల్మనరీ మరియు కార్డియాక్ కేర్ అందించబడిందని ఇందులో ఐ వి యాంటీబయాటిక్స్ , నెబ్యులైజేషన్ , నాన్-ఇన్వాసివ్ వెంటిలేషన్ , హైపర్ టెన్షన్ కోసం ఎన్ టి జీ ఇన్ఫ్యూషన్ , ఇన్సులిన్ ఇన్ఫ్యూషన్ మరియు పొటాషియం కరెక్షన్ ఉన్నాయి అని , పల్మనాలజీ , కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్ బృందాల నుండి మల్టీడిసిప్లినరీ మద్దతుతో , పేషేంట్ స్థిరమైన మెరుగుదల చూపించారు . మరియు ప్రస్తుతం క్లీనికల్గా స్థిరమైన , ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారు అని తెలిపారు . పేషేంట్ ఒకేసారి వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నందున ఈ కేసు సంక్లిష్టమైనదని . సకాలంలో చికిత్స అందించడం , అధునాతన పల్మనరీ కేర్ మరియు కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్తో సహకార ప్రయత్నాల ద్వారా , మేము ఆమె పరిస్థితిని స్థిరీకరించగలిగాము . తీవ్రమైన అనారోగ్యం ఉన్న పేషేంట్లకు చికిత్స అందించడంలో బహుళ విభాగ విధానం యొక్క ప్రాముఖ్యత ఈ పేషేంట్ కోలుకోవడం ద్వారా తెలుస్తుందని అన్నారు గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్ సోమాజిగూడ మరియు మలక్పట్  హైటెక్ సిటీ ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్  వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు . చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది . పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది . అరుదైన మరియు సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది . యశోద గ్రూప్ మెడిసిన్ మరియు సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ మరియు సబ్ స్పెషాలిటీలో అధునాతన రోగనిర్ధారణ మరియు చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం మరియు అధునాతన విధానాలను నిర్వహిస్తుంది . భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది . సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది అని అన్నారు

## ఆమె ఆశయ సాధనే మనం ఆమెకు అర్పించే నిజమైన నివాళి  తిలక్



**ఖమ్మం సెప్టెంబర్ 10 (ప్రజాబలం బ్యూరో)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ ఆశయ సాధనే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళి అని  ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు, ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు. చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఖమ్మం నగరం  గాంధీ చౌక్ ఏరియాలోని రజక వీధిలో జరిగింది.  చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు  వేసి తిలక్ తో పాటు, రజక సంఘం నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూతెలంగాణలో వెట్టిచాకిరి, దొరల పెత్తనంపై ధైర్యంగా పోరాడిన మొదటి మహిళల్లో చాకలి ఐలమ్మ  ఒకరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెడతామని ప్రకటించిన విషయాన్ని  తిలక్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడపు నాగరాజు, రజక సంఘ నాయకులు దుగ్గి మూర్తి, ఏనుగంటి శంకర్, ధనకొండ శ్రీనివాస్, గంధం కోటేశ్వరరావు, మామిడాల శ్రీనివాస్, పిల్లుట్ల వెంకన్న, తాళ్లూరి వెంకన్న, ధనకొండ సత్యనారాయణ, మామిడాల ఉపేందర్ , 46వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, తుపాకుల నాగేశ్వరరావు,గరిడేపల్లి రాజేష్, మహిళా నాయకులు పిల్లుట్ల సీత, మామిడాల నాగమణి, సట్టు భారతి, అలవాల ఉష తదితరులు పాల్గొన్నారు

## మర్పల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం
## ముఖ్యఅతిథి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 10 ( ప్రజాబలం )వికారాబాద్ జిల్లా :** మర్పల్లి /మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం రాష్ట్ర స్థాయి జనతా గ్యారేజ్‌గా మారినట్లే, మర్పల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం కూడా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే జనతా గ్యారేజ్‌లా పనిచేస్తుంది" అని అన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రైతులు యూరియా కోసం కష్టపడుతుంటే వారిని పరామర్శించే నాయకులపై కేసులు పెడుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. "ఇలాంటి కేసులకు భయపడేది లేదు" అని ఆయన స్పష్టం చేశారు.అలాగే, ప్రగతి భవన్‌ను ప్రజాభవన్‌గా మార్చి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క కూర్చున్నారని గుర్తుచేసిన ఆయన, "అప్పుడు ఉన్న బంగారు బాత్రూంలే వాడుతున్నారా?" అని ప్రశ్నించారు.స్థానిక ఎమ్మెల్యే, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై కూడా డాక్టర్ ఆనంద్ విమర్శలు గుప్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులను మరచి రాజకీయాలు మాట్లాడడం సమంజసం కాదని, నిజంగా రాజకీయాలే చేయాలనుకుంటే రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి రాజీనామా చేయాలని సవాల్ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యాలయం కేవలం పార్టీ కార్యక్రమాలకే కాకుండా ప్రజల అవసరాల కోసం కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో చేయాల్సిన పనులు, ఆన్లైన్ సేవలను ఉచితంగా అందించే కేంద్రంగా పార్టీ కార్యాలయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రతిరోజు ఒక నాయకుడు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు.తరువాత డాక్టర్ మెతుకు ఆనంద్, మర్పల్లి మండల నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు మాజీ సీఎం కేసీఆర్ పాటలకు ఉల్లాసంతో చిందేసి నృత్యాలు చేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

## మాజీ రైతుబంధు అధ్యక్షులు నాయబ్ గౌడ్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 10 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని మాజీ రైతుబంధు అధ్యక్షులు నయబ్ గౌడ్ తెలిపారు గ్రామాల్లో చూస్తున్నట్టయితే టైఫాయిడ్ డెంగు మలేరియా ఇలా అనేకమైనటువంటి విష జ్వరాలతో ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారని అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుద్ధ్యం కార్యక్రమాలు క్రమంగా జరిగేటట్టు చూడాలని తెలిపారు గ్రామాల్లో వీధిలైట్లు పారిశుద్ధ్యంలో బ్లీచింగ్ పౌడర్ కోళాయిల వద్ద కాలువల వద్ద మోరీలకు ఇరువైపులా పరిశుభ్రత పాటించాలని తెలిపారు ప్రభుత్వం వెంటనే స్పందించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో సహకరించి ప్రజలకు మంచి ఆరోగ్యం మంచి పరిసరాల పరిశుభ్రతకల్పించాలని తెలిపారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 10( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి/ మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన పెద్దోళ్ల నారాయణ అనారోగ్యంతో మరణించడం జరిగిందిఇట్టి విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అంత్యక్రియల కొరకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపడం తో పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిర అశోక్ మాజీ ఎంపీటీవీ రవి గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్,మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు

ఈ కార్యక్రమం లో పెద్దోళ్ల రాజు, జోగిని గోపాల్, పెద్దోళ్ల మోహన్ పెద్దోళ్ల పాపయ్య, గొల్లముసలి రాజు, పెద్దోళ్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 :** ప్రభుత్వం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం,హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు,హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ప్రజల సౌకర్యార్థం ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు.వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయం తో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 :** తెలంగాణ సాయుధ, భూ పోరాట ఉద్యమంలో కీలకపాత్ర పోషించి పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్,వివిధ శాఖల జిల్లా అధికారులు,వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పెత్తందారుల అణచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. భూమి కోసం,భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిందని, సాగు చేసే వారికి భూమి కోసం ఉద్యమించిందని తెలిపారు.తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికిన మొదటి వ్యక్తి చాకలి ఐలమ్మ అని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని,ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవుతారని,ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు 10 లక్షల రూపాయల వరకు విలువైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పట్టుదల,ఏకాగ్రతతో పని చేస్తే సామాన్యుడు కూడా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలువచ్చని అన్నారు.మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# వీరనారి ఐలమ్మ ధైర్యసాహసాలు యువతకు ఆదర్శం

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సమాజానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి: అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి** జిల్లా సెప్టెంబర్ 10:సమాజంలో అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ నేటి యువతకు స్ఫూర్తిదాయక మని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు.

చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, వివిధ కుల సంఘాల ప్రతినిధుల తో కలసి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని త్యాగం చేసారని, ఆమె పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా సమాజంలోని ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొవాలన్నారు.

ఈ కార్యక్రమంలో బిసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి కాంతమ్మ, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 10, 2025: (ప్రజాబలం ప్రతినిధి)**వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ బుధవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని చూపిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ -10 (ప్రజాబలం ప్రతినిధి)**వైద్య చికిత్స నిమిత్తం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో అందజేశారు. బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన ఎదురుగట్ల నాగరాజు ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లగా, అక్కడ బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం రావడంతో స్వదేశానికి తీసుకువచ్చారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఆయన వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయాల్సిందిగా ఆయన భార్య లావణ్య జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను వేడుకుంది.స్పందించిన జిల్లా కలెక్టర్ వైద్య చికిత్స నిమిత్తం 35 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును నాగరాజు భార్య లావణ్య కు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేశారు. తన భర్త వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు లావణ్య కృతజ్ఞతలు తెలిపింది.

# ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల పరిశీలన

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 10 :** 2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి,మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలోని పుష్కర్ ఘాట్ ను మండల తహసిల్దార్ రఫతుల్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు,త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:**బాసర మండలంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. దెబ్బతిన్న పంట లను పూర్తిస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టపరిహారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి.



**సెప్టెంబర్ 10, 2025- నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని ఆలయ అధికారులు శాలువాతో సత్కరించి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తర్వాత ఆయన మహంకాళి అమ్మవారిని కూడా దర్శించుకున్నారు.

అనంతరం మంత్రి జూపల్లి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.190 కోట్ల వ్యయంతో బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు చేయనున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో చర్చించి బాసర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాసరను ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న గోదావరి పుష్కరాల కోసం ఇప్పటికే పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖలతో సమన్వయం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై తాను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో అంజనా దేవి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి పట్టణంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ ఒక మహోన్నతమైన స్థానాన్ని సంపాదించారు. ఆమె పోరాట స్ఫూర్తి, ధైర్యం ఈ తరానికి ఆదర్శం. తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవడం ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు,ఈ సందర్భముగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తొలి భూ పోరాటానికి నాంది పలికిన సాహసవనిత. రజాకర్ల అరాచకాలకు ఎదురొడ్డి ఎర్రజెండా పట్టి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు. అలాగే, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల హైదరాబాదులోని కోఠి ఉమెన్స్ కాలేజీని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా అమ్మాయిలకు ఉన్నత విద్యలో కొత్త అవకాశాలు కల్పించిందని చెప్పారు. చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచారని గుర్తుచేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్, జిల్లా టీజీవో అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్, సంగారెడ్డి తహసీల్దార్ జయరాం, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేష్, వెనుకబడిన తరగతుల జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్,జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణు, రజక సంఘ సభ్యులు,వివిధ కుల సంఘాల నాయకులు,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మకమైన ఇండియా ట్రావెల్ అవార్డ్స్ 2025 రెండవసారి అందుకున్న సదరన్ ట్రావెల్స్




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన మరియు ప్రముఖ ప్రయాణ సంస్థలలో ఒకటైన సదరన్ ట్రావెల్స్, పర్యాటక రంగంలో తన అసాధారణమైన సేవలకు మరోసారి గుర్తింపు పొందింది. 2025 ఇండియా ట్రావెల్ అవార్డ్స్లో ట్రావెలర్స్ చాయిస్ ఎక్సలెన్స్ అవార్డుని సెప్టెంబర్ 9, 2025 మంగళవారం నాడు న్యూఢిల్లీ లోని Le Meridien Hotelలో జరిగిన ఘన కార్యక్రమంలో అందుకుంది. ఈ అవార్డును మరోసారి అందుకోవడం ద్వారా, సదరన్ ట్రావెల్స్ తన విశిష్ట స్థానాన్ని తిరిగి నిరూపించుకుంది. ఇండియా ట్రావెల్ అవార్డ్స్ సంస్థకు ఇది రెండవసారి లభించడం విశేషమైన విషయం.

ఈ ప్రతిష్టాత్మక అవార్డు ను ముఖ్య అతిథి గౌరవనీయులు భారత ప్రభుత్వ పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ శేఖావత్ గారు, అతిథి గౌరవం శ్రీ సుమన్ బిల్లా గారు (డైరెక్టర్ జనరల్, పర్యాటక శాఖ, భారత ప్రభుత్వం) మరియు శ్రీ అశ్విని లోహాని గారు (సభ్యులు, జాతీయ పర్యాటక సలహా మండలి) అందజేశారు.

ఇండియా ట్రావెల్ అవార్డ్స్ అనేవి భారతదేశ ప్రయాణ మరియు హాస్పిటాలిటీ రంగాలలో అత్యంత గౌరవనీయమైన అవార్డులుగా పరిగణించబడతాయి. ఇవి వినూత్నత, వినియోగదారుల సంతృప్తి, మరియు సేవల గొప్పతనాన్ని గుర్తించి అందించబడతాయి. రెండుసార్లు ఈ అవార్డు గెలుచుకోవడం ద్వారా, దేశీయ మరియు అంతర్జాతీయ యాత్రలలో అసాధారణమైన ప్రయాణ అనుభవాలను అందించడంలో సదరన్ ట్రావెల్స్ నిరంతర కృషిని ఇది ప్రతిబింబిస్తుంది.

ఈ సందర్భంగా, సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృష్ణమోహన్ అలపాటి మాట్లాడుతూ:"2025 ఇండియా ట్రావెల్ అవార్డ్ను రెండవసారి అందుకోవడం మాకు గొప్ప గౌరవం. మా కస్టమర్ల విశ్వాసం, మరియు మా సంస్థ సిబ్బంది అంకితభావంతో చేసిన కృషికి ఇది గుర్తింపు. సదరన్ ట్రావెల్స్ లో మా లక్ష్యం ఎప్పుడూ ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మాత్రమే కాకుండా, స్ఫూర్తిదాయకంగా, మరపురాని అనుభూతిగా చేయడమే. ఈ అవార్డు, పర్యాటక రంగంలో నూతన ప్రమాణాలను స్థాపించాలనే మా సంకల్పాన్ని మరింత బలపరుస్తుంది."

సదరన్ ట్రావెల్స్ గత కొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా తన సేవలను విస్తరిస్తూ, దేశీయ, అంతర్జాతీయ, కార్పొరేట్ ప్రయాణాల కోసం 2000కిపైగా టూర్ ప్యాకేజీలు అందిస్తోంది. ప్రయాణ అనుభవాలు, బలమైన కస్టమర్ సపోర్ట్, మరియు ప్రపంచ స్థాయి సేవా ప్రమాణాలతో ప్రయాణ రంగంలో కొత్త తరహా సేవలను అందిస్తూ కొనసాగుతోంది.

ఈ అవార్డు సదరన్ ట్రావెల్స్ కు మరింత ఉత్తమ సేవలందించేందుకు, భారతదేశం మరియు ప్రపంచంలోని పర్యాటక ప్రదేశాలను పర్యాటకులకు పరిచయం చేసే కొత్త ప్రయాణాలు రూపొందించేందుకు ఉత్సాహపరుస్తోంది" అని సంస్థ పేర్కొంది.

సదరన్ ట్రావెల్స్ గురించి: 1970లో శ్రీ అలపాటి వెంకటేశ్వరరావు గారు సదరన్ ట్రావెల్స్ ను స్థాపించారు. ఈరోజు భారతదేశంలోనే అత్యంత విశ్వసనీయమైన ప్రయాణ సంస్థలలో ఒకటిగా నిలిచింది. 2000కిపైగా దేశీయ, అంతర్జాతీయ హాలిడే ప్యాకేజీలు, యాత్రా ప్యాకేజీలు మరియు కస్టమైజ్డ్ హాలిడే ప్యాకేజీలతో విస్తృత సేవల శ్రేణిని అందిస్తోంది. 55 ఏళ్లకు పైగా అనుభవం, మరియు 45 లక్షలకుపైగా సంతృప్తికరమైన కస్టమర్లతో, విశ్వసనీయత మరియు ఉత్తమ సేవలతో దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలను సాగిస్తుంది. PH: 98480 23236

# యువతులు ఫిట్నెస్‌పై దృష్టి పెట్టాలి ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**

హైదరాబాద్: యువతులు, మహిళలు ఫిట్నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించి నిత్యం వ్యాయామం, యోగ వంటి ఆరోగ్యాన్ని పెంపొందించే అంశాలను అలవాటు చేసుకోవాలని ప్రముఖ ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్ సూచించారు.

నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక ఫిట్నెస్ క్యాంపులో ఆయన మాట్లాడారు. క్షణం తీరికలేని నగర జీవితంలో శారీరక శ్రమ తగ్గిపోవడంతో పలు రకాల వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని చెప్పారు. ముఖ్యంగా యువతులు, మహిళలు ఊబకాయం వంటి సమస్యలతో అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు.

ఈ నేపథ్యంలో యుక్త వయసు నుంచే వ్యాయామం, జుంబా, డ్యాన్స్ వంటి ఫిట్నెస్ కార్యక్రమాలు చేయాలని అను ప్రసాద్ సూచించారు. విద్యార్థి దశ నుంచే వ్యాయామానికి సమయం కేటాయించడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే సమస్యలను నివారించవచ్చని కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి ఉదయశ్రీ అనిత పేర్కొన్నారు.క్యాంపులో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ చంద్ర ముఖర్జీ, ట్రైనర్ అను ప్రసాద్‌ను అభినందించారు. విద్యార్థులకు స్కిప్పింగ్ రోప్స్, షట్టిల్ బ్యాట్స్, గ్రిప్పర్స్ పంచిపెట్టారు.

# ఐలమ్మ జీవితం ఆదర్శం: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు సాధించాల సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూల మాల వేసి నివాళర్పించారు,తొలి భూ పోరాటానికి సామాజిక న్యాయానికి నాంది పలికిన ధైర్యశాలి, వీరనారి చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఎన్నో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి ఒకరూ ఉద్యమ స్ఫూర్తిగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com